AKANDA BHOOMI RNI : APTEL/2022/84042




# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 115 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుదవారం 04-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ఈ దుష్ట సంప్రదాయం చంద్రబాబును వదలదు

### రాజకీయ కక్షసాధింపులతోనే పాలన

ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.

గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను ఆయన పరామర్శించారు.



గుంటూరు: ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మిగతా 2లో

## సంక్షేమంతో పాటు,సామాజిక న్యాయం ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం



మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో,రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై తన సందేశాన్ని వినిపించారు.

వివిధ శాఖల వారు చేపడుతున్న కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.

జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఉదయం ఐ డి ఓ సి కార్యాలయం లో మిగతా 2లో

## రాష్ట్రంలో జిమ్ ఉన్న ఏకైక పోలీస్ స్టేషన్ ఇదే

### తప్పు చేసినవాడికి కులమేంటి..?

ఏపీలోని విజయవాడలో నూతనంగా నిర్మించిన సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ ప్రారంభం ఘనంగా జరిగింది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు.

రాష్ట్రంలో మోడల్ పోలీస్ స్టేషన్లలో సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ టాప్ అని తెలిపారు.



ఏపీలోని విజయవాడలో నూతనంగా నిర్మించిన సత్యనారాయణ పురం మిగతా 2లో

## బీఆర్ఎస్ వారితో మేము ఎందుకు భేటీ అవుతాం



- ఆ పార్టీతో కలిసే అవసరం లేదని తేల్చిచెప్పారు
- కేసీఆర్ పాలనలో ప్రజాస్వామ్యం కాలరాశారని, నియంతృత్వంగా వ్యవహరించారని ఆరోపించారు
- సీఎం రేవంత్ వచ్చి సంవత్సరం అయిందని, ఇప్పుడు అదే ద పరిస్థితి ఉందని విమర్శించారు.
- తెలంగాణ ప్రజల కలలను కల్లలు చేసిన పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్ అని మండిపడ్డారు.

బీఆర్ఎస్ వారితో మేము ఎందుకు భేటీ అవుతాం..అని ఎంపీ ఈటల రాజేందర్ హాట్ కామెంట్స్ చేశారు. మిగతా 2లో

ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలు ముఖ్యం

జపాన్ కిటాక్యూషు మేయర్ బృందంతో సీఎం రేవంత్ భేటీ

రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న సీఎం

ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా 'తెలంగాణ రైజింగ్' నినాదం ఇచ్చామన్న సీఎం

రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ

దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచేలా భవిష్యత్ ప్రణాళికలు: రేవంత్‌రెడ్డి

విద్య మీద పెట్టే ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన సీఎం అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

అదేవిధంగా ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.

విద్య మీద పెట్టే ఖర్చు.. భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని తెలిపారు.

పేద ఆరోగ్యం తమ ప్రభుత్వం బాధ్యత అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళికర వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు.

రూ.2,700 కోట్లు అత్యాధునిక సదుపాయాలతో కొత్తగా ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు.

దేశంలో వందేళ్ల క్రితం కులగణన జరిగిందని.. మళ్లీ వందేళ్ల తరువాత తొలిసారిగా తెలంగాణలో కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## వరల్డ్ క్లాస్ ప్రమాణాలతో 'ఫోర్త్ సిటీ'

### 'తెలంగాణ రైజింగ్' తో నవశకానికి నాంది.

### ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

### రీజినల్ రింగ్ రోడ్డుతో రాష్ట్ర రూపు రేఖలే మారబోతున్నాయి

హైదరాబాద్:విద్య మీద పెట్టే ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన సీఎం అనంతరం రాష్ట్ర ప్రజలను మిగతా 2లో



## తెలంగాణ కౌరవుల చేతిలో ఉంది.. మూడేళ్లు ఓపికపడితే మన రాజ్యం వస్తుంది



- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి మల్లారెడ్డి తీవ్ర ఆరోపణలు
- తెలంగాణ ప్రస్తుతం కౌరవుల చేతిలో ఉందని వ్యాఖ్య
- కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు విఫలమయ్యాయని విమర్శ

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మూడేళ్లు ఓపిక పడితే మన రాజ్యం వస్తుందని ఆయన అన్నారు. జరిగిన మిగతా 2లో

## రష్యా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ భారీ దాడులు



ఉక్రెయిన్, రష్యా మధ్య ఉద్రిక్తత మరోసారి తారస్థాయికి చేరింది. రష్యాలోని వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ పెద్ద ఎత్తున డ్రోన్ దాడులకు తెగబడింది.

మాస్కో: ఉక్రెయిన్, రష్యా మధ్య ఉద్రిక్తత మరోసారి తారస్థాయికి చేరింది. రష్యాలోని వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ పెద్ద ఎత్తున డ్రోన్ దాడులకు తెగబడింది. మిగతా 2లో

## గాజాలో అన్నార్తులపైకి కాల్పులు 31 మంది మృతి

170 మందికి పైగా గాయాలు

ఇజ్రాయెల్‌పై విమర్శల వెల్లువ



రఫా (గాజా స్ట్రిప్): గాజాలో మాటలకందని ఘోరం చోటుచేసుకుంది. అన్నార్తులపై ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం విచక్షణారహితంగా కాల్పులకు తెగబడింది. ఐరాస సాయాన్ని కాదని అమెరికా దన్నుతో మిగతా 2లో

## మెగా దాడులు సక్సెస్ .. రష్యాకు తగిన శాస్తే జరిగింది

ఉక్రెయిన్ తాజాగా రష్యా సైనిక వైమానిక స్థావరాలపై భీకర డ్రోన్ దాడులకు పాల్పడింది.



కీవ్: ఉక్రెయిన్ తాజాగా రష్యా సైనిక వైమానిక స్థావరాలపై భీకర డ్రోన్ దాడులకు పాల్పడింది. ఈ మెగా దాడులను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సమర్థించుకున్నారు. ఇది అద్భుతమైన ఆపరేషన్‌గా అభివర్ణించిన ఆయన.. రష్యాకు భారీ స్థాయిలో నష్టం మిగతా 2లో

## రేషన్ బియ్యం వద్దనుకునే వారికి నగదు



- మచిలీపట్నంలోని రాజపేటలో చౌకధరల దుకాణం ద్వారా రేషన్ పంపిణీని ప్రారంభించిన మంత్రి
- ప్రతినెలా ఒకటి నుంచి 15వ తేదీ వరకు చౌకధరల దుకాణాల్లో రేషన్ ఇస్తామన్న కొల్లు రవీంద్ర
- కార్డుదారుల అభిమతం మేరకు బియ్యం బదులు నగదు, చిరుధాన్యాలు ఇచ్చేలా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వెల్లడి మిగతా 2లో

ఉర్సా కంపెనీకి చట్ట ప్రకారమే భూములు కేటాయించామని వెల్లడి

ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని లోకేశ్ సవాల్

తప్పు అని తేలితే జగన్ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

ఈనో వాడండి... కాస్త రిలీఫ్ వస్తుంది అంటూ ఎద్దేవా

రాష్ట్ర ప్రజలు కోరుకున్న విధంగా చౌకధరల దుకాణాల ద్వారా పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ విధానానికి శ్రీకారం చుట్టిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.

ఇది పురోగమన విధానం. పేదలకు సక్రమంగా నిత్యావసరాలు అందేలా చూడాలనే కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు.

గత ప్రభుత్వంలో తొలిరోజు సగటున 11 లక్షల మంది రేషన్ తీసుకోగా.. నిన్న ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా లక్షల కుటుంబాలు రేషన్ అందుకున్నాయి.

## జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్

### ఇది పురోగమన విధానం

### జగన్ ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన మంత్రి నారా లోకేశ్

రాష్ట్ర ప్రజలు కోరుకున్న విధంగా చౌకధరల దుకాణాల ద్వారా పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ విధానానికి శ్రీకారం చుట్టిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.ఇది పురోగమన విధానం. పేదలకు సక్రమంగా నిత్యావసరాలు మిగతా 2లో



## 'టెన్త్ విద్యార్థులకు నారా లోకేష్ క్షమాపణలు చెప్పాలి'



- మంత్రి నారా లోకేష్ టెన్త్ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ డిమాండ్ చేశారు.
- క్షమాపణలు చెప్పడమే కాకుండా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలన్నారు.

## రష్యా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ భారీ దాడులు

ఇంత భారీ మొత్తంలో ఉక్రెయిన్ దాడులకు పాల్పడటం ఇదే తొలిసారి. తూర్పు సైబీరియా సరిహద్దులోని సైనిక స్థావరాలే లక్ష్యంగా సుదీర్ఘంగా ప్రయాణించ గలిగే డ్రోన్లను కీవ్ ప్రయోగించింది. ఉక్రెయిన్ దాడి చేసినట్లు రష్యాలోని ఇర్కుట్స్ గవర్నర్ ధ్రువీకరించారు. ఆ దేశానికి చెందిన రిమోట్ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్ తమ మిలటరీ యూనిట్‌ను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఒలెన్యా, బెలయా సహా నాలుగు మిలటరీ ఎయిర్‌బేస్‌లపై దాడులు జరిగినట్లు వెల్లడించారు.కీవ్ మీడియా వెల్లడించిన కథనాల ప్రకారం.. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ చేపట్టిన ఆపరేషన్‌లో 40కి పైగా రష్యన్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు ధ్వంసమయ్యాయి. ఇందులో టీయూ–95, టీయూ–22ఎం3 బాంబర్లు, కీలకమైన ఏ–50 ఎయిర్ క్రాఫ్ట్ కూడా ధ్వంసమైనట్లు సమాచారం. ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలైన తర్వాత ఇంత భారీ మొత్తంలో ఉక్రెయిన్ దాడులకు తెగబడటం ఇదే తొలిసారి. దాడికి సంబంధించిన వీడియోలు రష్యా మీడియాలో ప్రసారమయ్యాయి. రష్యా వద్ద అపారమైన క్షిపణి సంపద ఉంది. ఆ దేశంతో పోలిస్తే ఉక్రెయిన్ దగ్గర భారీ ఆయుధాలు లేవు. దీంతో రిమోట్ సాయంతో సుదీర్ఘంగా ప్రయాణించగలిగే డ్రోన్ల వ్యవస్థను అభివృద్ధి చేసుకుంది. గతంలోనూ రష్యా సైనిక స్థావరాలు, చమురు బావులపై దాడులు చేసేందుకు వీటిని ప్రయోగించింది.తాజా పరిణామాల నేపథ్యంలో ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యా పిలుపునిచ్చింది. ఇస్తాంబుల్‌లో సోమవారం ఇరుదేశాల నేతలు సమావేశమవ్వాలని కోరింది. రష్యా ప్రతిపాదనలకు ఉక్రెయిన్ అంగీకరించింది. మంత్రి రుస్టెమ్ ఉమెరోవ్ నేతృత్వంలోని బృందం సోమవారం ఇస్తాంబుల్‌కు చేరుకుంటుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు.

## గాజాలో అన్నార్తులపైకి కాల్పులు 31 మంది మృతి

గాజా లో ఇజ్రాయెల్ స్వయంగా సహాయ కేంద్రాలను మొదలుపెట్టడం తెలిసిందే. వాటినుంచి ఆహారం తెచ్చుకోవడానికి వెళ్తున్న వారిపై తూటాల వర్షం కురిపించింది. ఆ కాల్పుల్లో 31 మంది పాలస్తీనావాసులు బలయ్యారు. కనీసం 170 మందికి పైగానే గాయపడ్డట్టు హమాస్ వర్గాలు వివరించాయి. సహాయ కేంద్రానికి కిలోమీటర్ దూరంలో ఈ దారుణం జరిగినట్టు గాజా ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు ప్రత్యక్ష సాక్షులు కూడా తెలిపారు. దీనిపై అంతర్జాతీయంగా దుమారం రేగుతుండటంతో ఇజ్రాయెల్ తీవ్ర ఇరకాటంలో పడింది. అలాంటి ఉదంతమేదీ ఇప్పటిదాకా తమ దృష్టికి రాలేదని నెతన్యాహు ప్రభుత్వం చెప్పుకొచ్చింది. దీనిపై దర్యాప్తేపట్టినట్టు పేర్కొంది.

## మెగా దాడులు సక్సెస్ .. రష్యాకు తగిన శాస్తే జరిగింది

కలిగించిందని, ఆ దేశానికి తగిన శాస్తేనని ప్రకటించారు.'స్పైడర్స్ వెబ్' పేరుతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఉక్రెయిన్ మొత్తం 117 డ్రోన్‌లను ఉపయోగించిందని, దీనికి తగిన సంఖ్యలో డ్రోన్ ఆపరేటర్లు పాల్గొన్నారని జెలెన్స్కీ చెప్పారు. వారు రష్యా వైమానిక స్థావరాలలో ఉంచిన వ్యూహాత్మక క్రూయిజ్ క్షిపణి వాహక నౌకలను ఢీకొట్టేలా చేశారని పేర్కొన్నారు. తమ సిబ్బంది ఈ దాడులు చేసేందుకు ఏడాది పాటు ప్రణాళిక వేశారని, అది ఇప్పుడు ఇది సంపూర్ణంగా అమలయ్యిందని, ఇది పూర్తిగా ప్రత్యేకమైన ఆపరేషన్‌అని గట్టినమ్మకంతో చెబుతున్నానని జెలెన్‌స్కీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ దాడితో రష్యన్ల 40 యూనిట్లకు పైగా వ్యూహాత్మక వైమానిక స్థావరాలను కోల్పోవడం తనకు సంతృప్తికరంగా అనిపించిందని, తాము ఇటువంటి దాడులను ఇకముందు కూడా కొనసాగిస్తామని జెలెన్‌స్కీ తెలిపారు. ఈ దాడిలో కీవ్ సహాయం అందించిన వారిని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు ఆయన తెలిపారు.

## బీఆర్ఎస్ వారితో మేము ఎందుకు భేటీ అవుతాం

ఆ పార్టీతో కలిసే అవసరం లేదని తేల్చిచెప్పారు. నాంపల్లిలోని బీజేపీ పార్టీ స్టేట్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ పాలనలో ప్రజాస్వామ్యం కాలరాశారని, నియంతృత్వంగా వ్యవహరించారని ఆరోపించారు. సీఎం రేవంత్ వచ్చి సంవత్సరం అయిందని, ఇప్పుడు అదే పరిస్థితి ఉందని విమర్శించారు. తెలంగాణ ప్రజల కలలను కల్లలు చేసిన పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్ అని మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే.. రేవంత్ రెండు నాలుకల ధోరణితో నష్టం చేస్తున్నారని విమర్శించారు. అబద్ధాలు ఫక్తు రాజకీయాలు తప్ప ప్రజలను బాగు చేసుకొనే ఆలోచనే లేదన్నారు.కాళేశ్వరం కమిషన్ వేసి 7 సార్లు వాయిదా వేసిందని, రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నారా ? అని ప్రశ్నించారు. ఆ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. మీరు వేసిన ఇతర కమిషన్ల రిపోర్ట్‌లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు మీద ఏం చేశారని నిలదీశారు.

## తెలంగాణ కౌరవుల చేతిలో ఉంది.. మూడేళ్లు ఓపికపడితే మన రాజ్యం వస్తుంది

తెలంగాణ ఆవిర్భావ వేడుకలో మల్లారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రం కౌరవుల చేతిలో ఉందని, కాంగ్రెస్ నాయకులకు పాలన చేతకావడం లేదని విమర్శించారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజలు నిరాశలో ఉన్నారని ఆయన ఆరోపించారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణలో వ్యాపార కార్యకలాపాలు మందగించాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది" అని మల్లారెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీల్లో ఒక్కటీ కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో ఉన్న బస్సులను కూడా సరిగా నడపలేకపోతున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ హామీ నీటిమీద రాతగానే మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, ఇంతవరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "కొలువులు ఎక్కడ ఇచ్చారు? యువతకు ఏం సమాధానం చెబుతారు?" అని నిలదీశారు.ప్రభుత్వం కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని, దీనివల్ల అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని మల్లారెడ్డి ఆరోపించారు. .

## సంక్షేమంతో పాటు,సామాజిక న్యాయం ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందరాన్ని స్వీకరించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందుగా అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో,రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై తన సందేశాన్ని వినిపించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

## రేషన్ బియ్యం వద్దనుకునే వారికి నగదు

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఇచ్చే బియ్యం విషయమై ప్రభుత్వం కీలక ఆలోచన చేస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. రేషన్ బియ్యం వద్దనుకునే కార్డుదారులకు నగదు ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఆయన నిన్న కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని రాజపేటలో చౌకధరల దుకాణం ద్వారా రేషన్ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో పేదల బియ్యాన్ని పక్కదారి పట్టించి వేలకోట్ల రూపాయలు దోచేశారు. ఇంటింటి రేషన్ పేరుతో కార్డుదారులనూ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. అందుకే రేషన్ బియ్యం మాఫియాను అరికట్టడంతో పాటు ప్రజలను నుంచి వచ్చిన అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకున్న కూటమి సర్కార్ చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇకపై ప్రతి నెలా ఒకటి నుంచి పదిహేనో తేదీ వరకు చౌకధరల దుకాణాల్లో రేషన్ అందుబాటులో ఉంటుంది. కార్డుదారుల ఇష్టప్రకారం బియ్యం బదులు నగదు, రాగులు, సజ్జలు ఇతర చిరుధాన్యాలు ఇచ్చేలా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది అని మంత్రి వెల్లడించారు.

## 'టెన్త్ విద్యార్థులకు నారా లోకేష్ క్షమాపణలు చెప్పాలి'

తాడేపల్లి : మంత్రి నారా లోకేష్ టెన్త్ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పడమే కాకుండా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలన్నారు. పదో తరగతి పరీక్ష పత్రాల దిద్దుబాటులో ఘోర వైఫల్యానికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన పుత్తా శివశంకర్.. ' జరిగిన తప?ఉకు అంగీకరించకపోగా ఎదురు దాడి చేయడం సిగ్గుచేటు. పదో తరగతి విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోంది. మార్కులు తక్కువ వేసి వేలాది మంది విద్యార్థులను ఫెయిల్ చేశారు. రీవెరిఫికేషన్ చేయిస్తే ఎంతోమందికి మంచి మార్కులు వచ్చాయి. టెన్త్ క్లాస్ అనేది పిల్లలకు సున్నితమైన దశ. అలాంటి పరీక్ష పేపర్లు దిద్దేటప్పుడు ఎంతో జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ రికార్డుల కోసం వారం రోజుల్లోనే పేపర్లు దిద్దాలని చూశారు. కనీసం టీచర్ల సంఖ్యను కూడా పంచకుండా పేపర్లు దిద్దించారు. వేలాది మంది విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కచ్చితంగా దీనికి బాధ్యత తీసుకోవాలి. రీవెరిఫికేషన్ కు తీసుకున్న రూ. 6 కోట్ల ఫీజను వెంటనే తిరిగి ఇచ్చేయాలి. ఎల్లో మీడియాలో తప్పుడు కథనాలు రాయించి తప్పించుకోవాలని చూస్తే సహించలేదు' అని హెచ్చరించారు.

# వరల్డ్ క్లాస్ ప్రమాణాలతో 'ఫోర్త్ సిటీ'

ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. విద్య మీద పెట్టే ఖర్చు.. భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని తెలిపారు. పేద ఆరోగ్యం తమ ప్రభుత్వం బాధ్యత అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలికర వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. రూ.2,700 కోట్లు అత్యాధునిక సదుపాయాలతో కొత్తగా ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు.దేశంలో వందేళ్ల క్రితం కులగణన జరిగిందని.. మళ్లీ వందేళ్ల తరువాత తొలిసారిగా తెలంగాణలో కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 56 శాతంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. కులగణనకు ఇన్‌స్పిరేషన్ తెలంగాణే అని సీఎం తెలిపారు.ప్రపంచంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు.. అన్ని రంగాల్లో పోటీపడేలా పక్కాగా పాలసీ డాక్యుమెంట్ తీసుకొస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ నదికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టబోతున్నామని పేర్కొన్నారు. న్యూయార్క్, టోక్యోలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఫోర్త్ సిటీ ఉండబోతోందని.. ప్రపంచ స్థాయి పెట్టుబడులకు అదే ఫ్యూచర్ సిటీ కేంద్ర బిందువుగా మారబోతోందని అన్నారు. దేశ, విదేశాలు తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చామని.. హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దేందుకు జపాన్ సహకరిస్తుందని పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుతో హైదరాబాద్ మహానగరంగా ఆవిర్భవించిన విషయం అందరికీ తెలుసని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో రాష్ట్ర రూపు రేఖలే మారబోతున్నాయని జోస్యం చెప్పారు. మెట్రో విస్తరించకపోవడం వల్లే హైదరాబాద్ టాప్ సిటీల్లో 9వ స్థానానికి పడిపోయిందని అన్నారు. త్వరలోనే మెట్రోను విస్తరించి అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలు ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అయితే, దేశంలో నెంబర్‌వన్ పోలీస్ వ్యవస్థగా తెలంగాణ అవతరించిందని ఆయన తెలిపారు. యువతను కుంగదీస్తున్న డ్రగ్స్‌ను నియంత్రించడంలో తెలంగాణ పోలీసులకు అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. గంజాయి మాఫియా రాష్ట్రంలో అడుగు పెట్టాలంటేనే వారిలో వెన్నులో వణుకు పుడుతోందని అన్నారు. సుందరీమణుల అందాల పోటీలు మాత్రమే కాదు.. 108 దేశాలకు చెందిన ప్రతినిధులు అందాల పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. అందాల పోటీలతో తెలంగాణ బ్రాండ్ ప్రపంచానికి పరిచయం చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర సాధన పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు."తెలంగాణను ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్నారు. 11 ఏళ్లు పూర్తయి 12వ ఏడాదిలోకి అడుగుపెట్టాం. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదం ఇచ్చాం. ఆర్థిక వృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా భవిష్యత్ ప్రణాళికలు తీర్చిదిద్దుతున్నాం" అని సీఎం తెలిపారు.తెలంగాణ రాష్ట్రం 11 వసంతాలు పూర్తిచేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చారిత్రక దినాన, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులను ఆయన స్మరించుకున్నారు. వారి ఆత్మశాంతికి ప్రార్థిస్తూ, వారి త్యాగనిరతిని కొనియాడారు.రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రేవంత్‌రెడ్డి నేడు తన సందేశాన్ని విడుదల చేశారు. "తెలంగాణ ప్రజలంతా ఐక్యంగా పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నారు. ఈ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయ్యాయి. మనం ఇప్పుడు 12వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నాం" అని పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా తమ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్' అనే నినాదాన్ని ముందుకు తెచ్చిందని సీఎం వెల్లడించారు. ఈ నినాదం రాష్ట్ర ప్రగతికి, ప్రజల ఉన్నతికి అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ఆర్థిక ప్రగతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. "రాష్ట్రం అన్ని రంగాల్లోనూ గణనీయమైన అభివృద్ధి సాధించి, యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచేలా భవిష్యత్ ప్రణాళికలను రూపొందిస్తున్నాం" అని వివరించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, తెలంగాణను ఉన్నత శిఖరాలకు చేర్చడమే తమ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమవుతుందని, ఈ దిశగా అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జపాన్ కిటాక్యూషు మేయర్ కజుహిసా టక్యూచీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం సీఎం రేవంత్ ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలంగాణ, కిటాక్యూషు మధ్య పరస్పర సహకార ఒప్పందం సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ మరియు పట్టణ ఆవిష్కరణలలో సహకారానికి పునాది అవుతుందని అన్నారు. హైదరాబాద్ కిటాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీ కోసం ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఇదిలా ఉంటే ఏప్రిల్‌లో సీఎం రేవంత్ రెడ్డి కిటాక్యూషులో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా జపాన్‌తో ఎకో టౌన్ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. పలు కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం చేసుకున్నాయి.

# జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్

అందేలా చూడాలనే కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో తొలిరోజు సగటున 11 లక్షల మంది రేషన్ తీసుకోగా.. నిన్న ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా లక్షల కుటుంబాలు రేషన్ అందుకున్నాయి.ఎప్పుడు వస్తుందో తెలియని రేషన్ వాహనాల కంటే షాపుల వద్దకు వెళ్లడమే ప్రజలు సౌకర్యంగా భావిస్తున్నారనేందుకు ఇది నిదర్శనం. ఇక పనులు మానుకుని రేషన్ వాహనాల కోసం పడిగాపులు కాయాల్సిన పనిలేదు. 15 రోజుల వరకు షాపుల్లో రేషన్ పొందవచ్చు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దకే అందించనున్నారు. భవిష్యత్ లోనూ ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అందులో పేర్కొన్నారు.విశాఖలో ఉర్సా కంపెనీకి భూ కేటాయింపులపై వైసీపీ అధినేత జగన్ చేసిన ఆరోపణలపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ఒకవేళ ఆ ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని లోకేశ్ బహిరంగ సవాల్ విసిరారు. ఆరోపణలు చేయడం, ఆ తర్వాత వాటి నుంచి తప్పించుకోవడం జగన్ రెడ్డికి కొత్తేమీ కాదని ఆయన విమర్శించారు.ఈ మేరకు మంత్రి లోకేశ్ ఓ ప్రకటన చేశారు. "ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారంటూ మీరు (జగన్ రెడ్డి) తీవ్ర ఆరోపణలు చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటీ పార్క్ హిల్ – 3 లో ఎకరం కోటి రూపాయల చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. అలాగే, కాపులుప్పాడలో ఎకరా యాభై లక్షల రూపాయల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. కేవలం బురదజల్లి ప్యాలెస్‌లో దాక్కోవడం కాదు, మీరు చేసిన ఆరోపణలను నిరూపించండి. ఈ ఛాలెంజ్‌కు మీరు సిద్ధమా జగన్ రెడ్డి గారు?" అని ప్రశ్నించారు.గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఒక్క కొత్త కంపెనీని కూడా తీసుకురాలేకపోయారని, పైగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారని లోకేశ్ ఆరోపించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని తాము పనిచేస్తున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు రాబడుతున్నామని, నూతన కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడం చూసి జగన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. "ఈనో వాడండి, కాస్త రిలీఫ్ వస్తుంది" అంటూ లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, ఎవరైనా ఆధారాలతో వస్తే చర్చకు సిద్ధమని ఆయన పునరుద్ఘాటించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్, ఫన్నీ.. ఫన్నీ సెటైర్లు విసిరారు ఏపీ మంత్రి నారా లోకేష్. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు లోకేష్. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' లో.. ' ఫేక్.. ఫ్యాక్ట్' అంటూ జగన్ ఫొటోతో కూడిన ఒక పోస్ట్ చేశారు.ఆ పోస్ట్ లో లోకేష్ ఏం చెప్పారంటే.. 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ – 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్‌కు సిద్ధమా జగన్ రెడ్డి గారు?' అంటూ సవాల్ చేశారు నారా లోకేష్.ఇంకా, నారా లోకేష్ తన పోస్ట్‌లో ఏమన్నారంటే.. 'మీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబడుతున్నాం. కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం చూసి మీరు తట్టుకోలేకపోతున్నారు. ఈనో వాడండి కాస్త రిలీఫ్ వస్తుంది.' అంటూ సెటైరికల్ చురకలంటించారు నారా లోకేష్. మరి ఈ సవాల్‌ను వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటారో.. లేదో చూడాలి.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చిందని చెప్పారు. పోరాడి సాధించిన యోధుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో అదే కసి.. స్ఫూర్తితో పనిచేశామన్నారు. 2023లో ఓడిపోయినా తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నామని చెప్పారు. మూడేండ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని వెల్లడించారు. అమెరికాలోని డాలస్ నగరంలోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు, బీఆర్ఎస్ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్నారైలు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంర్భంగా మాట్లాడుతూ.. ' మిమ్మల్ని చూసి తెలంగాణ గడ్డ గర్విస్తున్నది. ఖండాలను దాటి తెలంగాణ నైపుణ్యాన్ని చాటిన మీ అందరికీ వందనం. తెలంగాణకు ప్రతీకగా నిలిచిన మీ అందరికీ అభివందనం. అమెరికాలోని తెలంగాణవాసులను చూసి తెలంగాణ తల్లి గర్విస్తున్నది.

# ఈ దుష్ట సంప్రదాయం చంద్రబాబును వదలదు

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. రెడ్‌బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం అత్యంత ప్రమాదకరమనే విషయాన్ని చంద్రబాబు గ్రహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాల ప్రకారం పనిచేయాల్సిన పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే ఏర్పడే దారుణాలను ఇప్పటికే రాష్ట్రం అంతా చూస్తున్నారని అన్నారు. దీనిపై పౌరసమాజం కూడా గళం విప్పాలని, లేని పక్షంలో సమాజానికే రక్షణం లేకుండా పోతుందని సజ్జల ఆందోళన వ్యక్తం చేశారు.ఇంకా ఆయనేమన్నారంటే... గత ఏడాది ఎన్నికల ఫలితాలు ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో హింసాకాండ ప్రారంభమైంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే లోగానే రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలతో టీడీపీ శ్రేణులు చెలరేగిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటి కొనసాగింపుగా పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం, అరెస్ట్‌లు చేయించడం వంటి రాజ్యహింస ప్రారంభించారు. ముందుగా సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై అధికార దుర్వినియోగంకు పాల్పడుతూ పోలీసుల ద్వారా తప్పుడు కేసులు బనాయించారు. పెద్ద ఎత్తున వారిని అరెస్ట్ చేసి జైలుపాలు చేశారు. తరువాత దశలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దృష్టి సారించారు. అసలు ఎటువంటి తప్పు చేయకపోయినా సరే, ఒక ప్రణాళిక ప్రకారం స్క్రిప్ట్ సిద్ధం చేయడం, దానికి అనుగుణంగా అరెస్ట్‌లు, జైళ్ళకు పంపడం చేస్తున్నారు.ఇక మూడోదశలో భాగంగా సామాన్యులు, జర్నలిస్ట్‌లపై కూడా రాజ్యహింసను ప్రయోగిస్తున్నారు. ఈ మొత్త వ్యవహారానికి చట్టాలకు అనుగుణంగా పనిచేయాల్సిన పోలీస్ వ్యవస్థను, రాజకీయ ఒత్తిళ్ళతో ఇష్టారాజ్యంగా పనిచేయాలంటూ ప్రోత్సహించారు. దాని పరిణమాలే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రర్. ఇది ఇలాగే కొనసాగితే మొత్తం సమాజమే అశాంతిమయం అవుతుంది. రక్షించాల్సిన పోలీసులే చట్టాలను తమ చెప్పుచేతల్లోకి తీసుకుని, ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ప్రజలకు రక్షణ లేని పరిస్థితి ఎదురవుతుంది. తక్షణం పౌరసమాజం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ విపరిణామాలు ప్రజాస్వామిక వ్యవస్థకే చేటు కలిగిస్తాయి.

రాజకీయ కక్షసాధింపులతోనే పాలన

మాజీ ఎంపీ నందిగం సురేష్ మీద పన్నెండు కేసులు నమోదు చేశారు. తప్పుడు కేసులో అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. ఒకదాని తరువాత మరొకటి చొప్పున కేసులు నమోదు చేయడం, బెయిల్ పై బయటకు రాగానే పాత కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపడం చేస్తున్నారు. పార్టీ నాయకుడు తురకా కిషోర్ మీద కూడా ఇలాగే గతంలో జరిగిన సంఘటనలను తవ్వితీసి, వాటికి బాధ్యుడుగా చూపుతూ అర్థంలేని ఘటనల్లో అరెస్ట్ చూపుతున్నారు. ఆయన బెయిల్ తెచ్చుకునేందుకు సిద్దపడుతుండటంతో, బయటకు రాగానే మరో పీటీ వారెంట్‌తో సిద్దంగా ఉన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఒక స్క్రిప్ట్ ను సిద్దం చేసుకుని దాని ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారు.

# రాష్ట్రంలో జిమ్ ఉన్న ఏకైక పోలీస్ స్టేషన్ ఇదే

పోలీస్ స్టేషన్ ప్రారంభం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు.ప్రారంభోత్సవం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మోడల్ పోలీస్ స్టేషన్లలో సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ టాప్ అని తెలిపారు. కొన్ని పోలీస్ స్టేషన్లకు వస్తే బాధపెరుగుతుంది. కానీ.. ఈ పోలీస్ స్టేషన్‌కు వస్తే కార్పొరేట్ ఆఫీస్‌కు వచ్చిన ఫీలింగ్ కలిగిందని ఆమె హర్షం వ్యక్తం చేశారు.ఇవాళ ప్రారంభించిన ఈ మోడల్ పోలీస్ స్టేషన్ 320 గజాల్లో సుమారు రూ.2.50 కోట్లతో అద్భుతంగా కట్టారు. ఇక్కడ ఏసీపీ నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు ప్రత్యేక రూమ్ అందుబాటులో ఉంది. రాష్ట్రంలో జిమ్ (వ్యాయామశాల) ఉన్న ఏకైక పోలీస్ స్టేషన్ కూడా ఇదే అని ఆమె తెలిపారు. పోలీసులు శారీరకంగా, మెంటల్ ప్రెజర్ తట్టుకునేందుకు యోగా, జిమ్ రూమ్ అందుబాటులో ఉన్నాయి.మహిళలు ఫిర్యాదు చేయడానికి వస్తే వారి పిల్లలు ఆడుకోవడానికి ప్లేయింగ్ జోన్ ఏర్పాటు చేశారు. గత ఏడాది కాలంగా విజయవాడ కమిషనరేట్ పరిధిలో.. ముఖ్యంగా సత్యనారాయణపురం పీఎస్ పరిధిలో రైల్వే స్టేషన్, గంజా బ్యాచ్, ధర్నా చౌక్ ఇలా చాలా హాట్ స్పాట్స్ ఎక్కువగా ఉన్న ప్రాంతమిది. అందుకే ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్విజిబుల్ పోలీసింగ్ చేయడం ముఖ్యమని భావించి.. దాదాపు 200 కెమెరాలు ఏర్పాటు చేశామని ఆమె పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్ చుట్టూ 10 కెమెరాలు.. రౌడీషీటర్లు ప్రతి ఆదివారం సంతకం చేయాలి. వారు వచ్చారా? లేదా? అని గుర్తించడానికి ఫేస్ రికగ్నిషన్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని నేరాల నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నాం. విజయవాడ ప్రజలకు అవగాహన ఎక్కువ. శాంతిభద్రతల పరిరక్షణలో మేము భాగస్వాములవుతామని ముందుకు వస్తున్నారు. స్థానిక ప్రజలకు అవగాహన పెంచడంలోనూ పోలీసులు సక్సెస్ అయ్యారని హోం మంత్రి అనిత తెలిపారు.తాళం వేసిన ఇళ్లను గుర్తించి కెమెరాల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. దొంగతనాలు జరగకుండా పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఏ నేరం జరిగినా 24 గంటల్లో నిందితులను పోలీసులు పట్టుకోగలుగుతున్నారు అంటే.. ఇన్విజిబుల్ పోలీసింగ్ ద్వారానే సాధ్యం. పోలీసులు లేకపోయినా డ్రోన్ రోజూ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతూ ఉంటాయి. ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు భరోసా ఇవ్వడం ఒకవైపు.. మరోవైపు నేరస్తుల సంఖ్య తగ్గించడం ముఖ్య ఉద్దేశ్యం.రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. ఆ దిశగా ముందుకు సాగుతున్నామని ఆమె స్పష్టం చేశారు. గంజాయిని అరికట్టేందుకు ఈగల్ టీమ్ కీలకంగా పనిచేస్తోంది. ఈ మధ్య కాలంలో గంజాయి సాగు తగ్గింది. ఒడిశా పోలీసులతో ఈ వారంలో మన డీజీపీ గారు సమావేశం అవుతారు. జూన్ 21న విశాఖలో నిర్వహించనున్న యోగా డే కి ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్నారు. నెల రోజుల పాటు కార్యక్రమాలు ఏర్పాటు చేశాం.. మా పోలీసులు కూడా 5 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించామని హోం మంత్రి అనిత వెల్లడించారు.తప్పు చేసిన వారికి కులం, మతం ఏంటని హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశ్నించారు. తెనాలిలో ముగ్గురు యువకులను పోలీసులు రోడ్డుపై కొట్టిన ఘటనకు సంబంధించి ఆమె తొలిసారిగా స్పం దించారు. వారిని పరామర్శించేందుకు రేపు మాజీ సీఎం జగన్ తెనాలి వెళుతున్న నేపథ్యంలో ఆమె విలేకరులతో పలు విషయాలు వెల్లడించారు. విజయవాడ సత్యనారాయణపురం మోడల్ పోలీస్ స్టేషన్ ఈ రోజు డీజీపీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెనాలి ఘటనకు సంబంధించిన యువకులపై ఎన్ని కేసులు ఉన్నాయో డీజీపీ వివరాలు మీడియాకు తెలియజేశారని గుర్తు చేశారు. ఒక గంజాయి బ్యాచ్ పోలీస్ డిపా ర్ట్మెంట్ మీద చేయి చేసుకున్నప్పుడు, జరిగిన ఘటనను రాజకీయరంగు పులిమి, కులం మతం అంటగట్టటం ఏంటన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పోలీస్ డిపార్ట్మెంట్ ఏ విధంగా పనిచేస్తుందన్నారు. మాస్క్ అడిగిన పాపానికి గతంలో డాక్టర్ సుధాకర్ ను నడిరోడ్డుపై రెక్కలు విరిచి నడిరోడ్డుపై చొక్కా విప్పిన సందర్భాన్ని మర్చిపోయారా అని జగన్?ను అన్నారు.ఆరోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి చేసినప్పుడు..మా కార్యకర్తలకు బీపీ వచ్చిందని జగన్ సమర్థించుకున్నాడని తెలిపారు. రాజమండ్రిలో వరప్రసాద్ అనే వ్యక్తి ఇసుక మాఫియా గురించి మాట్లాడితే పోలీస్ స్టేషన్లో కూర్చోపెట్టి శిరోముండనం చేశారని గుర్తు చేశారు. ఆరోజు వరప్రసాద్, డాక్టర్ సుధాకర్ ఇళ్లకు వెళ్లి జగన్?ఎందుకు పలకరించలేదు అన్నారు.

# సోడిశెట్టి మంజు భార్గవి తనపై జరిగిన మోసం, వంచనపై పల్నాడు జిల్లా ఎస్పీకి స్పందనలో ఫిర్యాదు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, హోంమంత్రి అనితలకు విజ్ఞప్తి

**చిలకలూరిపేట జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, ఇర్లపాడు గ్రామానికి చెందిన సోడిశెట్టి మంజు భార్గవి తనపై జరిగిన మోసం, వంచనపై పల్నాడు జిల్లా ఎస్పీకి స్పందనలో ఫిర్యాదు చేశారు. ఏఆర్ కానిస్టేబుల్ మేకల నరేంద్ర, ధర్మవరపు దుర్గాప్రసాద్ తనను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారని ఆమె ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, లోకేష్ లకు విజ్ఞప్తి చేస్తూ ఒక వీడియోను కూడా విడుదల చేశారు.

**బాధితురాలి ఆవేదన**

సోడిశెట్టి మంజు భార్గవి తన చదువు నిమిత్తం నానమ్మ గారి ఊరైన అద్దంకికి వెళ్లినప్పుడు విశ్వభారతి జూనియర్ ఇంటర్ కాలేజీ డైరెక్టర్, దూరపు బంధువు అయిన సోడిశెట్టి రామానాయుడు తనను ప్రేమ పేరుతో లోబరుచుకుని గర్భవతిని చేశాడని తెలిపారు. అధిక కట్నం, ఆస్తులకు ఆశపడి తనను మోసం చేసి వేరొకరిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధమయ్యాడని పేర్కొన్నారు. దీనిపై 2022 ఫిబ్రవరి 8న నరసరావుపేట దిశ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టగా, రామానాయుడు తల్లి సోడిశెట్టి వెంకటసుబ్బమ్మ, బంధువులు ధర్మవరపు దుర్గాప్రసాద్, మేకల నరేంద్ర (ఏఆర్ కానిస్టేబుల్) వచ్చి పెళ్లి చేస్తామని నమ్మబలికి తీసుకెళ్లారని వివరించారు.

**బలవంతపు వివాహం, బెదిరింపులు**

బంధువులు కావడంతో వారి మాటలు నమ్మి తాను వెళ్లగా, తన అత్తగారు సోడిశెట్టి వెంకటసుబ్బమ్మ, ఇతర బంధువులు రామానాయుడు కంటే అతని తమ్ముడు సోడిశెట్టి కామేశ్వరరావును పెళ్లి చేసుకోవాలని, అతను ఏ లోటూ లేకుండా చూసుకుంటాడని చెప్పారని మంజు భార్గవి తెలిపారు. తాను అంగీకరించకపోయినా, బలవంతం చేసి బెదిరించి, రామానాయుడు సోదరుడు కామేశ్వరరావుతో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో గుడిలో వివాహం చేశారని పేర్కొన్నారు. పెళ్లయిన మూడు రోజుల తర్వాత అద్దంకికి వచ్చామని, ఆ తర్వాత 16 రోజుల పండుగకు వస్తానని చెప్పి తన భర్త వెళ్లిపోయాడని, అప్పటినుంచి రామానాయుడు అసభ్యకరమైన వాట్సాప్ మెసేజ్‌లు పెడుతూ, మానసికంగా వేధిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయం తన భర్తకు చెప్పగా, తన అన్న గురించి ఏమి చెప్పినా విననని, తనకు తగిన శాస్తి చేశామని ఫోన్ పెట్టేశాడని, అత్తయ్యకు చెబితే తనకు తెలియదని, ఏంచేసుకుంటావో చేసుకోమని బెదిరించిందని



బాధితురాలు వాపోయారు.

**నిరాదరణ, తప్పుడు ప్రచారం**

చేయగలిగింది ఏమీ లేక తన పుట్టిల్లు అయిన ఇర్లపాడు గ్రామం వచ్చి పెద్దలతో చెప్పగా, అత్తింటివారు "వాడు ఎక్కడున్నాడో తెలియదు, వెతుకుతున్నాం" అని 14 నెలలు కాలయాపన చేశారని మంజు భార్గవి తెలిపారు. 2023 ఏప్రిల్ 27న తన తల్లిదండ్రులు, తమ్ముళ్లతో కలిసి అత్తవారింటికి వెళ్లగా, అత్తయ్య బంధువులతో మాట్లాడి తన భర్త వచ్చే వరకు అక్కడే ఉంటానని చెప్పి, తన తల్లిని కూడా తనతో ఉండేలా చేసి తన తల్లిదండ్రులు వెళ్లారని వివరించారు. తెల్లవారేసరికి అత్తయ్య చెప్పా పెట్టకుండా ఇల్లు వదిలి వెళ్లారని, అప్పటినుంచి తాను, తన తల్లి అక్కడే ఉంటున్నామని పేర్కొన్నారు. అయినా రామానాయుడు, ధర్మవరపు దుర్గాప్రసాద్, ఏఆర్ కానిస్టేబుల్ మేకల నరేంద్ర అద్దంకి పట్టణంలో తన గురించి చెడుగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 2023లో తనపై, బంధువులపై ఫిర్యాదు చేసినట్లు ఇటీవల అద్దంకి పోలీసులు చెప్పేవరకు తమకు తెలియదని, పోలీసులు ఫోన్లు చేసి తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ మేకల నరేంద్ర, ధర్మవరపు దుర్గాప్రసాద్ మనుషులను వెంటబెట్టుకొని వచ్చి విడాకులు ఇచ్చి ఇల్లు ఖాళీ చేసి వెళ్లాలని, లేకపోతే తమను, తమ బంధువులను ఇబ్బంది పెడతామని, మేనమామ పిల్లలు విదేశాలకు వెళ్లకుండా కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు.

**ఫోన్ హ్యాకింగ్, హత్యాయత్నం**

తాను ఏమి తప్పు చేశామని జైలుకెళ్లాలని ప్రశ్నించిన మంజు



భార్గవి, తన అత్తగారింటికి వెళ్లినప్పటినుంచి ధర్మవరపు దుర్గాప్రసాద్, మేకల నరేంద్ర, తన భర్త కామేశ్వరరావు, రామానాయుడు కలిసి తన ఫోన్‌ను హ్యాక్ చేసి, తనకు సంబంధం లేకుండా తన ఫోన్ నుంచి మెసేజ్‌లు, ఫోన్ కాల్స్ వెళ్లేటట్టు చేసి తనను చెడ్డదానిగా చిత్రీకరించడానికి ప్రయత్నించారని ఆరోపించారు. పలుమార్లు రామానాయుడు, తన అత్తయ్య ప్రోద్బలంతో ఏఆర్ కానిస్టేబుల్ మేకల నరేంద్ర, ధర్మవరపు దుర్గాప్రసాద్ తనపై హత్యాయత్నం చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు.

**న్యాయం కోసం పోరాటం**

రామానాయుడు, ఏఆర్ కానిస్టేబుల్ మేకల నరేంద్ర, ధర్మవరపు దుర్గాప్రసాద్ ల వల్ల తనకు ప్రాణహాని ఉందని, తనపై, తన కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెట్టిస్తూ ఇబ్బంది పెడుతున్నారని మంజు భార్గవి ఆవేదన వ్యక్తం చేశారు. గోవింద అంబిక జూనియర్ కాలేజీ డైరెక్టర్‌గా పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి రామానాయుడు, సమాజ రక్షణ విభాగంలో ఉద్యోగం చేస్తున్న నరేంద్ర, ధర్మవరపు దుర్గాప్రసాద్ లు ముగ్గురూ కలిసి ఆడపిల్లలకు చేస్తున్న అన్యాయాలు నలుగురికీ తెలియాలని, తన జీవితం నాశనమైనట్లుగా మరే ఆడపిల్లలకు అన్యాయం జరగకుండా తనకు న్యాయం చేయాలని గౌరవ పల్నాడు జిల్లా ఎస్పీకి స్పందనలో ఫిర్యాదు చేశానని తెలిపారు. తనకు న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తానని, మీడియా సహకరించాలని కోరారు. తనలా ఏ ఆడపిల్లలకు అన్యాయం జరగకుండా ఉండాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, హోంమంత్రి అనితలకు విజ్ఞప్తి చేస్తూ వీడియో విడుదల చేస్తున్నానని, దయచేసి మీడియా వారందరూ సహకరించి ఈ వీడియో వారికి చేరేవరకు షేర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# భూదరాళ్ళ సచివాలయంలో రేషన్ కార్డుల నమోదుకు గిరిజనులు ఇక్కట్లు



కార్డులు నమోదుకు నిత్యం తిరుగుతున్న డిజిటల్ అసిస్టెంట్ విధులకు రాక రోజు తప్పని పాట్లు..



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** అదో కొండ కోనల్లో ఉన్న మారుమూల ప్రాంతం.. ఆపై మెజర్ పంచాయితీ, సరైన రోడ్లుల్లేక..సచివాలయానికి చేరాలంటే 40, 50కిలోమీటర్ల దూర పైబడి ఉన్న భూదరాళ్ళ పంచాయితీ కేంద్రంలో ఉన్న సచివాలయానికి అత్యంత వ్యయ ప్రయాసలతో వెళ్ళాల్సిన పరిస్థితి. ఈ కార్యాలయానికెళితేనే ఏదైనా పనిఅవుతుంది తప్పా! వేరే మార్గం లేదు. అలాంటి సచివాలయంలో సుమారు 7వేల జనాభకలిగి 36గ్రామాల ప్రజలకు ఇదే ప్రధాన కార్యాలయం. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల సవరణ, కొత్తగా కార్డుల నమోదు, చేర్పులు, మార్పులకు కల్పించిన సదవకాశాన్ని మేం పొందాలంటే ఎన్ని అవంతరాలేదురైన ఈ సచివాలయానికి వచ్చేతీరాలి. అలాంటి కార్యాలయంలో గత వారం రోజులుగా రేషన్ కార్డుల నమోదుకు ఉపాధి పనులు మాని వర్షానికి తడిచి, ఎండను ఎదుర్కొని కాలినడన లేక ఊరంతా కలిపి కొంత దూరం వరకు జీపుల్లో వెళ్ళినా సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ రోజుల తరబడి విధులకు రాక నానా అవస్థలు పడుతున్నామని నూకరాయితోట, ముకుడుపల్లి, కిండంగి తదితర ఆదివాసీ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా డిజిటల్ అసిస్టెంట్ కొరకు తిరిగితిరిగి అలసిపోయి .. మామ్మల్లి ఇన్నిసార్లు తిపోయించటం భావ్యం కాదని ఏ రోజు ఉంటారో కచ్చితంగా చెప్పండని సోమవారం నేరుగా డిజిటల్ అసిస్టెంట్ నే అడిగగా..మంగళవారం ఉంటానని రమ్మని చెప్పటంతో 3 వ తేది 3వేలు చెల్లించి జీపు కట్టుకుని భూదరాళ్ళ సచివాలయానికి వస్తే డిజిటల్ అసిస్టెంట్ విధులకు రాలేదని పిర్యాదు చేశారు. తీరా డిజిటల్ అసిస్టెంట్ విధులకు రాలేదని కనీసం ఫోన్ చేసినా పట్టించకోలేదంటూ ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ మరియు వార్డు సభ్యులు సంజీవ్ లు ఫోన్ చేస్తే వారం రోజులపాటు సెలవు లో ఉన్నట్టు తప్పుడు సమాధానం తెలిపినట్టు సర్పంచ్ సంజీవ్ తెలిపారు. భూదరాళ్ళ డిజిటల్ అసిస్టెంట్ వారం రోజులుగా కార్డుల నమోదు కు తిప్పిస్తున్నారని ఎన్ని రోజులు తిరగలంటూ సెక్రెటరీ లిలా కృష్ణను ఆయా గ్రామస్తులు ప్రశ్నించగా డిజిటల్ అసిస్టెంట్ సెలవు పెట్టలేదని తెలిపినట్టు ఆయా గ్రామస్తులు చెబుతున్నారు. ప్రజలకు సేవలు అందించలేని డిజిటల్ అసిస్టెంట్ పై తక్షణమే బదిలీ చేసి ప్రత్యామ్నాయంగా వేరే ఒకరిని నియమించాలని సర్పంచ్ ముత్యాలమ్మ, వార్డు సభ్యులు సంజీవ్ ఎంపీడీవో ను కోరినట్టు తెలిపారు. సచివాలయం కార్యదర్శి మరియు ఎంపీడీవో, స్థానిక సర్పంచ్ లకు కనీస సమాచారం ఇవ్వకుండ తరుచూ విధులకుడుమ్మా కొడుతూ ఉన్న (సక్రమంగా హాజరు కాకుండా) ఉన్న డిజిటల్ అసిస్టెంట్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ డిమాండ్ చేశారు. డిజిటల్ అసిస్టెంట్ విధులకు సక్రమంగా హాజరుకాకపోవటం విషయమై వచ్చిన పిర్యాదు పై ఇప్పటికే తగు హెచ్చరిక చేశామని ప్రజలకు సర్విస్ చేయని ఆ ఉద్యోగి పై ఉన్నతాదికార్లు కు తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో జీవిడి ప్రసాద్ రావు తెలిపారు.

# ఆదివాసీ ట్రస్టా? మెటాఫోర్సా?

సభ్యులకు న్యాయం చేయండి

ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ "మొట్టడం రాజబాబు "డిమాండ్

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ఆదివాసీ ట్రస్టా, మెటాఫోర్సా తేల్చి,సంబంధిత సభ్యులకు న్యాయం చేయవలసిన బాధ్యత ఆదివాసీట్రస్ట్ చైర్మన్ కోరాబు బాలం పడాల్, వైస్ చైర్మన్ కొయ్యం చిన్నబ్బాయి, సెక్రటరీ వండలం బాలయ్య లపై ఉందని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు డిమాండ్ చేసారు. చింతపల్లి మండలం అంతర్లలో కోరాబు బాలం పడాల్ మెటాఫోర్స్ నెట్ వర్క్ బిజినెస్ చేస్తూ వేలాదిమందిని సమీకరించి సమావేశాలు ఏర్పాటు చేయడం పోలీసులకంటపడి ఆ బిజినెస్ కు సంబంధించిన రికార్డులను పోలీసులు తీసుకెళ్ళారని,పోలీసు అధికారుల సలహా మేరకు ఆదివాసీ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆదివాసీలకు సేవలు చేస్తూ మెటాపోర్స్ బిజినెస్ చేస్తున్నట్లు ఆదివాసీ ట్రస్ట్ సభ్యులు చెబుతుండేవారని,సభ్యులకు మెటాఫోర్స్ లో వచ్చే డబ్బులలో సభ్యత్వం,విరాళం వసూళ్లు చేస్తుండేవారు. ఇదంతా మోసం అని చెప్పినా ఒక ఉపాధ్యాయుడు మీద పోలీసు కేసు పెట్టారు. గూడెం కు చెందిన ఒక యూట్యూబర్ ట్రస్ట్ సభ్యుడిని ఇంటర్వ్యూ చేస్తే, ఆ సభ్యుడుకి ట్రస్ట్ కు పిలిచి హెచ్చరించారు,ట్రస్ట్ సభ్యులు యూట్యూబర్ ఇంటికి వెళ్లి మానసికంగా దాడి చేసారు. ట్రస్ట్ కు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడిన వారిపైన ట్రస్ట్ సభ్యులు దాడికి సిద్దపడుతున్నారని భయపడేవారు. నెట్ వర్క్ బిజినెస్ సరిగ్గా నడవక పోవడంతోనే గత 6 నెలల నుండి సభ్యులకు కమీషన్లు (వారి భాషలో జీతాలు)ఇవ్వడం మానేసినట్లు తెలిసింది. మెటఫోర్స్ బిజినెస్ కు ఆదివాసి ట్రస్ట్ ముసుగు వేసి ఇన్నాళ్లు నడపడారు. ఆదివాసీ ట్రస్ట్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సెక్రటరీ ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. ట్రస్ట్ ఛైర్మన్ పడాల్ వైస్ ఛైర్మన్,సెక్రటరీల మీద కోటి 38 లక్షల 50 వేల రూపాయల ఆరోపణ,వైస్ ఛైర్మన్,సెక్రటరీ మిగతా సభ్యులు ఛైర్మన్ పడాల్ మీద 100 కోట్ల రూపాయల ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపించి బాధిత సభ్యులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ లను కోరారు.



## ఘనంగా యోగ అంతర్జాతీయ దినోత్సవ దశాబ్ది వేడుకలు






కామారెడ్డి జిల్లా ప్రతినిధి **జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** యోగదినోత్సవం సందర్భంగా కామారెడ్డిలో 'యోగ వాక్' 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా కామారెడ్డి పట్టణంలో మంగళవారం "యోగ వాక్" నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో, పతంజలి యోగ సంస్థ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ వీణ గారు జెండా ఊపి యోగా వాక్‌కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %–% "యోగ ద్వారా మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుంది. ప్రతిరోజూ జీవన శైలిలో యోగాను భాగంగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు. రాబోయే కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండి, రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటలో ఎంతో ఆంతర్యం ఉంది, అందులో యోగకు ముఖ్యమైన స్థానం ఉంది" అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల్లో యోగా జాగ్రత్తలు ఆరోగ్యం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ యోగ వాక్‌లో ఆయుష్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, వైద్యాధికారులు డా. వెంకటేశ్వర్లు, డా. దేవయ్య, డా. నీలిమా, డా. విజయ, డా. విజయలక్ష్మి, డా. చైతన్య, డా. నహీద, ఇతర వైద్య సిబ్బంది గోపాల్, శ్రీనివాస్, మహమ్మద్ బైగు, యోగా శిక్షకులు, పతంజలి కుటుంబ సభ్యులు మరియు ఆయుష్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో తాటాకు ఇల్లు దగ్ధ

సర్వం కాలిపోయి 1.50 లక్షల ఆస్తి నష్టం



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ఆకస్మికంగా వ్యాపించినవిద్యుత్ షాక్ తో తాటాకు ఇల్లు పూర్తిగా కాలిపోయిన సంఘటన కొత్త బంగారంపేటలో చోటు చేసుకుంది. వివరాలు ఎలా ఉన్నాయి కొయ్యూరు మండలం బంగారంపేట పంచాయతీ కొత్త బంగారుపేట గ్రామానికి చెందిన చింతా వరహాలు తోపాటు కుటుంబ సభ్యులు ఉపాధి హామీ పథకం పనులు ముగించుకొని ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో ఆకస్మికంగా విద్యుత్ షా క్ తో మంటలు వ్యాపించాయి. దీంతో ఇంట్లో ఉన్న రెండు బీరువాలు బట్టలు తిండి గింజలు నగదు తో పాటు సర్వం కాలి బూడిద అయ్యాయని, సుమారుగా 1, 50వేల రూపాయలు నష్టం వాటిలిందని గ్రామస్తులు తెలిపారు. అదే సమయంలో పక్కనే ఉన్న తాటాకు ఇండ్లకు మంటలు వ్యాపించకుండా గ్రామస్తులందరూకలసి అదుపు చేశారు. విద్యుత్ షాక్ కారణంగా సర్వం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం అధికారులు స్పందించి నష్టపరిహారం తో పాటు నూతన పక్క గృహం మంజూరు చేయాలని బాధితులు చింతా వరహాలు కోరుతున్నాడు

## పెద్దకాలువలో నీటి ప్రవాహనికి అడ్డుగా పడివున్న చెట్టును తొలగించిన జాంపోలు బ్రదర్స్.





**ఆలమూరు, జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ పరిధిలోని జాతీయ రహదారి వద్ద జిల్లా పరిషత్



హైస్కూల్ ఏరియాలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి గుడి వద్ద సుమారు సంవత్సర కాలంగా పెద్దకాలువలో పెద్ద చెట్టు పడిపోయి నీటి ప్రవాహాన్ని అడ్డుకొంటు దుర్గంధాన్ని వెదజల్లె చెత్త ఆగిపోవుట వలన ఆంజనేయ స్వామి వారి గుడికి వచ్చె భక్తులకు,అక్కడ ఉన్న హేండ్ పైప్ లో మంచినీళ్ళు పట్టుకునే వారికి,రేవులో కాళ్ళు కడుక్కునే వారికి చాలా ఇబ్బందికరంగా ఉండేది. ఈ సమస్యను పరిష్కరించాలని నిర్ణయించుకుని ఇన్నాళ్ళకు మంగళవారం జాంపోలు బ్రదర్స్(జాంపోలు అబ్బులు,ఎంపిటిసి జాంపోలు నాగేశ్వర్రావు),వీరి బావ వెలిశెట్టి రాంబాబు చొరవ తీసుకుని వారి సొంత డబ్బులు రూ.10 వేలు ఖర్చు చేసి జెసిబి మిషన్ తో కాలువలో పడివున్న చెట్టును,చెత్తను తొలగించినారు. దీర్ఘ కాలంగా అపరిశుభ్రంగా ఉన్న పనిని అందరికి ఉపయోగపడేలా సామాజికసేవ చేసిన జాంపోలు బ్రదర్స్ ని,వెలిశెట్టి రాంబాబు ని ఆకుల నాగన్న,పలువురు అభినందించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు

ఈరోజు మజ్జిగ దాత అమెరికా దేశం కాలిఫోర్నియా కు చెందిన బృగుమళ్ళ వందన



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని బాలాజీ జ్యువెలర్స్ వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రతి రోజు బాటసారిలకు, వాహన శోధకులకు ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం 82 రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈరోజు అమెరికా వాస్తవ్యులు బృగుమళ్ళ వందన పుట్టినరోజు సందర్భంగా వారి భర్త సతీష్ , కుమార్తె సహస్ర కుమారుడు వంశీ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈరోజు 20వేల మైళ్ళు దూరంలో ఉన్న అమెరికా లోని కాలిఫోర్నియాకు చెందిన బృగుమళ్ళ వందన పుట్టినరోజు సందర్భంగా వారి భర్త సతీష్ వారి కుటుంబం ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించారని ఎక్కడో వేల కిలోమీటర్లు ఉద్యోగాలు చేసుకుంటున్న తమ మాతృదేశంపై ప్రేమతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వందన సతీష్ కుటుంబాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని కొత్త కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి రామానుజ, బొండాడ రాజేష్,%ఖ% కామేష్, పొట్టి రాజేష్, కాకి ఆనంద్, కాకి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిపోయిన మురికి నీరు

నేటికీ తొలగించని జిహెచ్ఎంసి. ఎమ్మెల్యే కార్పొరేటర్... బి ఆర్ఎస్ నేత రవికుమార్ డిమాండ్





**రంగారెడ్డి జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** పాపిరెడ్డికాలాని చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో నిండిన వర్షపు నీటిని పర్యవేక్షించిన బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు రవి యాదవ్ పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శేరిలింగంపల్లి 106 డివిజన్లో సకల సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్న మీసాలకు సంపంగి నూనె రుద్దుకున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ కొమ్ముకై చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిన తొలగించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు, ఇందులో మొరిగే కుక్కల లాగా ప్రజల సమస్యలు పరిష్కరించకుండా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ తో పాటు డిప్యూటీ కమిషనర్ వ్యవహారం ప్రజలకు నచ్చడం లేదని తెలుస్తోంద న్నారు, ఆరంభ టౌన్షిప్ లో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ పలు అక్రమాలకు పాల్పడి ఆటల స్థలాన్ని ఆక్రమించుకొని దాంట్లో కాలువ తీసి గోపి చెరువు తూముని మూసివేశాడని తెలిపారు, గోపీ చెరువును మినీ ట్యాంకుబండ్ గా మారుస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మినీ ట్యాంక్ బండ్ డబ్బులను సొంత ప్రయోజనాలకు వాడుకున్నాడని దుయ్యబట్టారు, రాజీవ్ గృహకల్పలో కనీసం వాహనాల పార్కింగ్ లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు చేపట్టడంతో వాహన యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాత్రి సమయాలలో గంజాయి మత్తు తాగే కొంతమంది యువకులు రాత్రి రెండు మూడు గంటల సమయంలో రోడ్లపై తిరుగుతున్న పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబడ్డారు, సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తక్షణమే చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని ఆయిల్ ఇంజన్ల ద్వారా తొలగించడానికి పంపులు ఫిట్టింగ్ చేసి సిద్ధం చేశారు, దీంతో ఉద్యోగస్తులకు వాహన యజమానులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయని పేర్కొన్నారు, ఇక్కడ ఖాళీ స్థలాలు కనబడితే అక్కడ కార్పొరేటర్ ఉదయం నాస్టా మధ్యాహ్నం భోజనం రాత్రిపూట ఫుల్ భోజనం లాగా భూములను తింటున్నాడని వ్యాఖ్యానించారు, ఇందులో కొంతమంది మహిళలు ఉన్నట్లు రవి కుమార్ దృష్టికి వచ్చిందని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు, ఈ కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ తో పాటు పార్టీ నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకోవాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం మాచారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు, ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసి మంజూరి పత్రాలు అంధ చేసినారు. త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఇండ్ల నిర్మాణం పత్రాన్ని కలెక్టర్ లబ్ధిదారురాలు పిట్టల రాధిక కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడి.విజయపాల్ రెడ్డి ఎంపీడీవో, తాసిల్దార్ ,స్పెషల్ ఆఫీసర్, దీహౌసింగ్ ఏ ఈ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది ఒత్తిడిని అధిగమించడానికి యోగా శిక్షణా తరగతులు



**సూర్యాపేట, జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** శాంతి భద్రతల రక్షణ, ముఖ్యమైన బందోబస్తులు, పండగల విధులు, ప్రజల రక్షణ, మొదలగు నిత్య విధులతో పని ఒత్తిడి గురవుతున్న పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు పోలీసు సిబ్బందికి యోగా శిక్షణా తరగతులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ గారి ఆదేశాను మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఈరోజు యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు, వారం రోజులపాటు పోలీసు సిబ్బందికి మానసిక ఒత్తిడిని అధిగమించే విధంగా యోగా తరగతులు ఉంటాయి. అర్మడ్ సిబ్బందితోపాటు విశ్రాంతిలో ఉన్న సిబ్బంది ఈ శిక్షణ తరగతులకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం నందు ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, యోగ శిక్షకులు పాపిరెడ్డి గురూజీ, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది ఉన్నారు.

## బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి



శాంతికి మారుపేరు సూర్యాపేట

డీఎస్పీ ప్రసన్న కుమార్

**సూర్యాపేట, జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** బక్రీద్ పండుగను సోదర భావంతో కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని డిఎస్పి ప్రసన్న కుమార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కిరాణం మర్చంట్ ఫంక్షన్ హాల్లో, జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు పీస్ కమిటీ మీటింగ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట ప్రజలు కుల,మతాలకతీతంగా సుహృద్భావ వాతావరణంలో పండుగలు జరుపుకొనే సంప్రదాయం ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈనెల 7 వ తేదీన బక్రీదు పండగ అని దానిని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. సాంప్రదాయాల నుండే చట్టాలు వచ్చాయని తెలిపారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని కుల మతాల మధ్యలో విభేదాలు సృష్టించే వీడియోలు, ఫొటోస్ పెడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా చట్టాన్ని చేతులకు తీసుకోవడం నేరమని అన్నారు. సోషల్ మీడియాలో మత కలహాలను సృష్టించే విధంగా, విషపూరిత పుకార్లను నమ్మవద్దని కోరారు. చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే మీరు పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని తెలిపారు. ప్రపంచ మొత్తానికి సూర్యపేట రోల్ మోడల్ గా ఉండాలని అన్నారు. మీకు ఏ సమస్యలు వచ్చినా సూర్యాపేట అధికారులను సంప్రదించాలని అన్నారు. హిందూ, ముస్లిం మతాలకు చెందిన మత పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఎమ్మార్వో కృష్ణయ్య, వెహికల్ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ రెడ్డి, ఎస్సైలు ఏడుకొండలు, సైదులు, ఆంజనేయులు, ప్రవీణ్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, హిందూ, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో అన్నదానం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ప్రతి మంగళవారం ఆరోగ్య పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాన్ని గడిచిన నాలుగు సంత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని,నేటి అన్నప్రసాదాని కి దాతగా తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్,ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముందుకు రావడం జరిగిందని, వారికి ఆలయ సేవకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నప్రసాద కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించాలనుకునే దాతలుట్ ఏర్రం చంద్రశేఖర్ 9849601438 ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్ కుమార్,డాక్టర్ బాలు,సిద్ధంశెట్టి శ్రీనివాస్,సంతోష్,వినోద్,స్వరూప లు పాల్గొనడం జరిగింది.

## నీటిలో మునిగిన ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యం









**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం సోమార్ పేట్ గ్రామ శివారులోని నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్లో నిన్న ముగ్గురు యువకులు గల్లంతైన విషయం తెలిసిందే. ఈ సంఘటనలో మధుకర్ గౌడ్(18), ఐతే నవీన్ (21) హర్ష వర్ధన్ (17)అనే ముగ్గురు యువకుల మృతదేహాలు మంగళవారం మధ్యాహ్నం వరకు లభించాయి. ఉదయం 8 గంటలకు మధుకర్ గౌడ్, ఉదయం 11:30 గంటలకు నవీన్, మధ్యాహ్నం ఒంటిగంటకు హర్షవర్ధన్ లను మృతదేహాలను గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను బయటకు తీశారు. లభ్యమైన యువకుల మృతదేహాల వద్ద తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న ఘటన అక్కడివారిని కలచివేసింది. ముగ్గురి యువకుల మృతదేహలను పోలీసులు ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య




**సూర్యాపేట, జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం మధ్యాహ్నం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట అప్జల్ రైస్ మిల్ ప్రాంతానికి చెందిన సారగండ్ల సాయికుమార్ అలియాస్ ఆంజనేయులు తండ్రి లేట్ పిచ్చయ్య వయస్సు 29 సంవత్సరాలు గత మూడు సంవత్సరాలుగా పొట్టి శ్రీరాములు సెంటర్లో ఐఫోన్ టెక్ (ఆండ్రాయిడ్ హార్డ్వేర్ సాఫ్ట్వేర్) అనే పేరు మీద షాప్ నిర్వహిస్తున్నాడు. ఇటీవల అతను ప్రేమ వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే బంధువులు సాయికుమార్ మృతి పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

# రెవెన్యూ గ్రామ సభలను సమస్యలు ఉన్న రైతులు, ప్రజలు వినియోగించుకోవాలి

జిల్లాలోని 23 మండలాల్లో 32 గ్రామాల్లో మొదలైన రెవెన్యూ గ్రామసభలు.

భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం.

ఈరోజు జరిగిన రెవెన్యూ సదస్సుకు ఇప్పటివరకు 91 దరఖాస్తులు .

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.






**సూర్యాపేట, జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం 20-25 రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గరిడేపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సధస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు రెవెన్యూ గ్రామాలలో ముందుగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం జిల్లాలోని తిరుమలగిరి మండలంలో గల జలాల్ పురం గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. సదస్సులో దరఖాస్తులు స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా సదస్సులో దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను అందించాలన్నారు. సదస్సులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులు వ్రాయడానికి సహకరించాలన్నారు. రెవెన్యూ సదస్సులు పక్కా ప్రణాళికలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల, ప్రజల నుండి రెవెన్యూ అంశాలపై దరఖాస్తుల స్వీకరిస్తారని, సమస్యలకు సంబంధించిన దరఖాస్తులన్నింటికీ తప్పక రసీదు ఇస్తారని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను విచారణకు వచ్చిన అధికారులకు గ్రామస్థాయిలో అందరూ సహకరించాలని కలెక్టర్ సూచించారు. భూ భారతి చట్టంలో అధికారుల వికేంద్రీకరణ చేయడం జరిగిందని ఎక్కువ శాతం దరఖాస్తులు తాసిల్దార్, ఆర్డీవో స్థాయిలోనే పరిష్కరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈరోజు జరిగిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి 91 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిపిఓ యాదయ్య, తాసిల్దార్ హరిప్రసాద్ , ఆర్ఐ జాజిరెడ్డి ,జూనియర్ అసిస్టెంట్ అనిత, అజయ్, వినోద్ ,శ్రీశైలం సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాకాలంలో దోమ కాటు వలన రోగాలు...






**శేరిలింగంపల్లి జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** దోమ కాటు నేటి రానున్న వర్షాకాలం రోజులలో చాలా ప్రమాదకరమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని, దోమ కాటుకి గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని కొండాపూర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు.మంగళవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో వన్ డే- వన్ వార్డు ఏంటోమాలజీ కార్యక్రమాన్ని కొండాపూర్ డివిజన్ వార్డు కార్యాలయం నుండి స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమలో భాగంగా అంజయ్య నగర్ కాలనీ వీధుల్లో స్థానిక నాయకులు, అధికారులు, సిబ్బందితో కలసి దోమలు నివారణ, వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, ఆవశ్యకత వంటి విషయాలపై ప్రజలలో అవగాహనా కల్పిస్తూ పాదయాత్ర చేశారు,ఈ సందర్బంగా అంజయ్య నగర్ కాలనీలో పలు వీధులలో ఉన్న చెత్తను సిబ్బందితో తొలగించడం జరిగిందన్నారు. ప్రతి ఇల్లు తిరుగుతూ అశుభ్రతగా ఉన్న ఇండ్లలో ఉన్న వారికీ వారి పరిసరాలపై అవగాహనా కల్పిస్తూ, శుభ్రతను పాటించాలని, దోమలు నివారణ కోసం చెయ్యాలసిన చర్యలు గూర్చి కార్పొరేటర్ హమీద్ పటేల్ గారు వివరించారు. దోమల నివారణ కోసం, ముందుగా దోమల పెరుగుదలకు సహాయపడే ఇండ్ల పరిసరాలలో నిలిచిన నీటిని తొలగించాలని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. దోమలు నివారణ కోసం కీటక వికర్షకాలు వాడలని చేతులకు, కాళ్లకు పొడవాటి రక్షణ దుస్తులు ధరించలన్నారు. ముఖ్యంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. దోమలు నిలిచిన నీటిలో గుడ్లు పెడతాయి, కాబట్టి ఆ యొక్క ఆ నీటిని తొలగించాలన్నారు. సిట్రోనెల్లా, లావెండర్ మరియు తులసి వంటి దోమల నివారణ మొక్కలను ఇంటి చుట్టూ స్థలం ఉంటే నాటుకోవటం లేదు అంటే కుండీలలో ఆ యొక్క మొక్కలను పెంచుకోవటం చెయ్యాలని ప్రజలకు కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు. నీటి కుండీలు,టబ్బులు, టైర్లలో మరియు ఇతర కంటైనర్లలో ఉన్న నీటిని ఖాళీ చెయ్యాలన్నారు. ఇండ్ల గార్డెన్ పాండ్లలో దోమల లార్వాలను తినే చిన్న చిన్న చేపలను పెంచాలని అన్నారు. ఇండ్లలోని నీళ్ల తొట్టెలు, బక్కెట్లలో ఉన్న నీటిని మూతతో కప్పి ఉంచాలని సూచించారు. ఈ వన్ డే- వన్ వార్డు ఏంటోమాలజీ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ గారితో బాటుగా ఏంటోమాలజీ ఏఈ తనూజ, ఇంచార్జ్ అబ్దుల్ సత్తార్, సూపెర్వైజర్ లత, మహేందర్, శానిటేషన్ సూపెర్వైజర్ కిరణ్ కుమార్ రెడ్డి, యస్ఎఫ్ఏ రమేష్, హెల్త్ డిపార్ట్మెంట్ విజయ్, సీనియర్ నాయకులు నరసింహసాగర్, రూప రెడ్డి, రఫియా బేగం, జుబెర్, స్వామి సాగర్, ప్రవీణ్ గుప్తా, ఆంజనేయులు సాగర్, సాయి బాబా సాగర్, తిరుపతయ్య, కృష్ణ, ఆంజనేయులు, సీతా రామ్, రవి, చెన్నయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపు కోవాలి

కామారెడ్డి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.

సోషల్ మీడియాలో వచ్చే వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** బక్రీద్ పండుగను శాంతియుతంగా,మత సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 7న బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ , పశుసంవర్ధక, రెవిన్యూ, రవాణా,మున్సిపల్ కమీషనర్స్ ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి కలెక్టర్ శాంతి కమిటీ సమావేశం జరిగింది.బక్రీద్ పండుగ ఏర్పాట్ల గురించి, ప్రార్థనా స్థలాల పరిశుభ్రత, గోవుల అక్రమ రవాణాను నివారించడం మరియు , బందోబస్తు నిర్వహణ ఇతర సంబంధిత అంశాల గురించి చర్చించడం జరిగింది.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ**

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్టులను ఏర్పాటుచేయాలని పోలీసుశాఖకు సూచించారు. గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి ఆహారం అందించడానికి మున్సిపల్ శాఖ తరపున చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లకు మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు సహకారం అందించాలని తెలిపారు. ప్రార్థనా స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే జిల్లాలో పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి విక్టర్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి ఆర్డీవో వీణ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి,మున్సిపల్ కమిషనర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని విత్తనాలను తయారు చేస్తున్న కంపెనీలు

మాకేం తెలియదని చేతులు ఎత్తిస్తున్న దుకాణదారులు

టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే బెదిరిస్తున్న వైనం











**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో నాణ్యతలేని ఎకరాలను విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్న ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు. లింగంపేట మండలంలోనీ కొర్పల గ్రామానికి చెందిన కుమ్మరి సాయిలు అనే వక్తి మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ సీడ్స్ ఫెర్టిలైజర్స్ దుకాణంలో మే 25న సిరి సీడ్స్ కంపెనీ యొక్క సిరి నీడ్స్ వడ్లను కొనుగోలు చేసి వాటిని పొలంలో చల్లేందుకు తీసుకువెళ్లి పొలం వద్ద సంచి ఇప్పి చూడగా అందులో మొలక వచ్చిన వడ్లు కనిపించడంతో అయోమయానికి గురి అయ్యాయి వెంటనే అందుకనే యజమానికి ఫోన్ చేయగా అతను కస్టమర్ కేర్ నెంబర్ ఇవ్వడంతో కస్టమర్ కేర్ కు ఫోన్ చేసిన బాధితుడు కస్టమర్ కేర్ కి ఫోన్ చేసి మాట్లాడగా మీరు సంచి ఎందుకు ఇప్పారు సంచి ఇప్పకముందే ఎందుకు చూసుకోలేదు అంటూ సంబంధం లేని విషయాలు మాట్లాడుతూ ఏం చేసుకుంటారో చేసుకోండి అని ఆ కంపెనీ సంబంధించిన కస్టమర్ కేర్ లో ఆ వ్యక్తి మాట్లాడినట్టు రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు.

## భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.మంగళవారం మాచారెడ్డి కేంద్రంలో గజ్జ నాయక్ తండలో రైతు వేదిక నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు. సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సదస్సుకు సుమారు 100 మంది రైతులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) విక్టర్, ఆర్డిఓ కామారెడ్డి వీణ, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, తహసీల్దార్లు సరళ, ఎంపీడీవో , ఎస్సై అనిల్, వ్యవసాయ అధికారి పవన్ ఎఫ్ ఆర్ ఓ దివ్య , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు పవిత్ర రోజుగా జరుపుకుంటారు

తెలంగాణ ఆంధ్రలో మూడు రోజులు బక్రీద్ సెలవులు...

**రంగారెడ్డి జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ప్రతినిధి. కే బి రాజు. బక్రీద్... ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండగ. ఈ రోజు మేకలను బలిచ్చి దగ్గరి బంధువులు, స్నేహితులకు మాంసం పంచిపెడుతుంటారు ముస్లింలు దీన్ని ఖుర్బానీ అంటారు. అలాగే కొత్తబట్టలు ధరించి ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు చెప్పుకుంటారు. రుచికరమైన నాన్ వెజ్ వంటకాలు, స్వీట్స్ రుచిచూస్తారు. ఇలా బక్రీద్ పండగను ముస్లింలు ఎంతో సంబరంగా జరుపుకుంటారు. కాబట్టి భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో ఈరోజు సెలవు ఇస్తారు. అయితే ఈసారి బక్రీద్ ఈ నెల(జూన్) లోనే ఉంది. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు జూన్ 7 బక్రీద్ సెలవుగా ప్రకటించాయి. అయితే ముస్లిందేశాల్లో మరీముఖ్యంగా మక్కా కొలువైన సౌది అరేబియాలో జూన్ 6నే బక్రీద్ జరుపుకోనున్నారు. ఈమేరకు ఇప్పటికే సౌదీ మతపెద్దలు ప్రకటించారు. ఇండియాలో కూడా జూన్ 6 సాయంత్రం నుండి బక్రీద్ ప్రారంభమయ్యే అవకాశాలున్నాయట. ఈ నేపథ్యంలో జూన్ 6న కూడా సెలవు ఇస్తారా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. దీనిపై తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది.బక్రీద్ పండగ నేపథ్యంలో వచ్చే శనివారం జూన్ 7 న సెలవు ఇచ్చారు. ఆ తర్వాత ఎలాగూ ఆదివారమే కాబట్టి సాధారణ సెలవు ఉంటుంది. కాబట్టి బక్రీద్ కు ఆదివారం కలిసిరావడంతో వరుసగా రెండ్రోజుల సెలవులు వస్తున్నాయి. అయితే ఇవి మూడ్రోజుల సెలవులుగా మారే అవకాశాలున్నాయా? ఇదే జరిగితే ఈ వీక్ లాంగ్ వీకెండ్ గా మారుతుంది. భారతదేశంలో ముస్లింలు మతపరమమైన అంశాల్లో పవిత్రమైన మక్కా కొలువైన సౌదీ అరేబియాను ఫాలో అవుతుంటారు. కాబట్టి అక్కడ శుక్రవారమే బక్రీద్ జరుపుకుంటున్నట్లు ప్రకటించారు. అంతేకాదు ముస్లింలు శుక్రవారంను ఎంతో పవిత్రంగా భావిస్తుంటారు... కాబట్టి ఆరోజే భారత్ లో కూడా బక్రీద్ ప్రార్థనలు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయి. కాబట్టి ముస్లిం సమాజం నుండి డిమాండ్స్ వస్తే శుక్రవారం కూడా సెలవు ఇచ్చే అవకాశాలుంటాయి. ఇదే జరిగితే వరుసగా శుక్ర, శని, ఆదివారాలు (జూన్ 6,7,8 తేదీల్లో) వరుస సెలవులు వస్తాయి.తెలంగాణలో మరీముఖ్యంగా హైదరాబాద్ లో





ముస్లింల జనాభా చాలా ఎక్కువగా ఉంటుంది. పాతబస్తీ ప్రాంతంలో ముస్లిం పండగలను చాలా ఘనంగా జరుపుకుంటారు. రంజాన్ పండక్కి కూడా తెలంగాణ ప్రభుత్వం రెండ్రోజుల సెలవులు ఇచ్చింది. ఇప్పుడు బక్రీద్ కు కూడా అలాగే రెండ్రోజుల సెలవులు ఇవ్వాలని కోరే అవకాశాలున్నాయి. ముస్లింల అభ్యర్థనను మన్నించి శుక్రవారం కూడా సెలవు ఇస్తే మూడ్రోజులు వరుస సెలవులు వస్తాయి. అందరికి సెలవు ఇవ్వకున్నా ముస్లిం ఉద్యోగులకు జూన్ 6న ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించనున్నారు. ఇక జూన్ 7న అంటే శనివారం ఎలాగూ సెలవు ప్రకటించారు... ఆ తర్వాత



ఆదివారం సెలవే. కాబట్టి మూడ్రోజులు కాకున్నా రెండ్రోజుల సెలవులయితే ఖాయం.సాధారణంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ తో పాటు ఇతర మతాల పండగలు, ప్రత్యేక వేడుకలు, ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేసారు. హైదరాబాద్ వంటి సున్నిత ప్రాంతాల్లో భద్రతా చర్యలు చాలా ఎక్కువగా ఉంటాయి. అలాంటిది బక్రీద్ పండగ శనివారం వస్తోంది... అంటే ఆరోజు హిందువులకు కూడా ఎంతో ప్రత్యేకమైన రోజు. కాబట్టి ఈసారి బక్రిద్ కు మరింత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు... బక్రీద్ పండక్కి సున్నితమైన ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై చర్యలు తీసుకుంటున్నారు. గతంలో బక్రీద్ పండగవేళ జంతుబలులు విషయంలో ఉద్రిక్తతలు చెలరేగిన ఘటనలను పరిగణలోకి తీసుకుంటున్నారు. ముస్లిం, హిందు మతపెద్దలతో చర్చించి శాంతియుత వాతావరణంలో పండగ జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు తెలం గాణ పోలీసులు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ వలీసాహెబ్ పుట్టినరోజు వేడుకలు



**యర్రగొండపాలెం జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** మీడియా రంగంలో నిబద్ధతతో సేవలందిస్తున్న సీనియర్ పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు, డాక్టర్ షేక్ వలీసాహెబ్ 50వ పుట్టినరోజు వేడుకలు మంగళవారం స్థానికంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు, తోటి పాత్రికేయులు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వలీసాహెబ్ ను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పూలమాలలు, బొకేలు అందించి, అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, వలీసాహెబ్ అనేక సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజలకు న్యాయం జరిగేలా చేసిన సాహసోపేతమైన పాత్రికేయుడు. అని కొనియాడారు. చిన్నవాడా, పెద్దవాడా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ తన కుటుంబసభ్యుల్లా భావించి, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని ప్రశంశించారు.వలీసాహెబ్ పాత్రికేయతకు నిలువెత్తు ఉదాహరణ అని పేర్కొన్నారు. ఏ వార్తలు వదలినా, వాస్తవాలను పరిశీలించి, వారిజల పక్షాన నిలబడి న్యాయం జరిగేలా ప్రయత్నించేవారు. ఆయనకు విలువలు, నిజాయితీ ప్రధానంగా (లిచాయి అని కొనియాడారు. అనంతరం షేక్ వలీసాహెబ్ మాట్లాడుతూ జర్మలిజం అనేది కేవలం ఉద్యోగం కాదు. ఇది ఒక నిబద్ధతతో కూడిన ధర్మవాధ్యక ఇది కత్తిమీద సాము లాంటిది. ఒకవైపు ప్రభుత్వ యంత్రాంగం, మరోవైపు ప్రజల వార్తలు మధ్య సమతుల్యతను పాటించాల్సిన బాధ్యతా రంగం. విలువలతో కూడిన పాత్రియతే నిజమైన జర్మలిజం అని స్పష్టం చేశారు. హోదాల కోసం కాదు, ప్రజల కోసం పని చేయాలి. ముఖ్యంగా పేద, అణగారిన వర్గాల సమస్యలపై జర్నలిస్టులు పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలలో (ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, టీవీ9 జాజీ,ఉపాధ్యక్షుడు. కొటేష్ (ఆంధ్రప్రభ). మాజీ అధ్యక్షుడు టీవీ5 రసూల్ ఖాన్, క్రమశిక్షణ సంఘం సభ్యులు బిగ్ టీవీ నాగేష్, అనంతభూమి యేసేబు, ఆర్జీవీ మల్లికార్జున. హెచ్ఎంటీవీ మణి, జర్నలిస్టులు షేక్ నాసర్ వలి, రవుఫ్,మారపాకుల ఆంజనేయులు, ఆలేటి అనిల్, కంచి బాలు, కొలుకులూరి కృష్ణయ్య,ఆవుల యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ వైద్యుల సన్మానం

యర్రగొండపాలెం నియోజకవర్గ గ్రామీణ వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షులుగా కూడా పనిచేస్తున్న డాక్టర్ షేక్ వలి సాహెబ్ ను ఆయన పుట్టినరోజు సందర్భంగా గ్రామీణ వైద్యులు ఘనంగా సన్మానించారు. శాల్వాలు, పూలమాలలతో సత్కరించారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ పల్లె పోగు జాషువా, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఈర్ల కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు డాక్టర్ కోట శాంసంగ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలచిన యన్. గోవిందరాజు అండ్ పార్టీ ఈవెంట్స్







**ఆలమూరు, జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో శనివారం ఉదయం శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి విగ్రహప్రతిష్ట,అదే రోజు మధ్యహ్నం భారీ అన్నసమారాధన జరిగిన విషయం అందరికి తెలిసినదే.అదే రోజు రాత్రి జరిగిన జాతరలో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఫేమస్ శ్రీ కనక మహాలక్ష్మి ఈవెంట్స్ నందపునేడి గోవిందరాజు అండ్ పార్టీ వారిచే ప్రతిష్టాత్మకమైన గొప్ప ప్రోగ్రామ్స్ స్టేట్ లెవెల్ ల్లో నిష్ణాతులైన కళాకారులచే 1. నెమలి కాంతారా 2. ఫైరింగ్ అఘోరా 3. బోనాల నృత్యం (తెలంగాణా,హైదరాబాద్ వారిచే)4. డప్పుల సంబరం5. ఫ్యాన్సీ డాల్స్ 6. స్టిక్ వాకర్స్ 7. ఏలూరు హనుమాన్ 8. తీన్ మార్ కార్యక్రమాలు చాలా హైలెట్ గా చూపరులను ఆకర్షించాయి.

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకే ప్రభుత్వ ధ్యేయం

పాడేరు టీడీపీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి.





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో మహిళాలకు చేయూత నందించి ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న కుట్టుమిషన్ల శిక్షణ ను అందరు సద్వినియోగ పర్చుకోవలని పాడేరు టీడీపీ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. కొయ్యూరు మండలం కాకరపాడు లో బి సి కార్పొరేషన్ సంస్థ ద్వారా మహిళాలకు అందించే కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంగళవారం టీడీపీ ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు లు ప్రారంభించారు.ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బి సీ కార్పొరేషన్ నుంచి కల్పించిన కుట్టు మిషన్ల శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. మహిళలు స్వయం సహాయకంగా తమ కుటుంబ పోషణకు తోడ్పాటు కల్పిస్తున్నట్టు తెలిపారు.18సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క మహిళ డ్వాక్రా గ్రూపులో చేర్చి వాళ్లకు ఏంతో ప్రయోజనకులను చేసిన ఘనత సి ఏం చంద్రబాబు దే అని ఆమె అన్నారు.103 మందికి తొలి దశలో మూడు నెలల పాటు ఈ శిక్షణ ఉచితంగా అందించనున్నట్టు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి తోట దొరబాబు, మండల మహిళా అధ్యక్షులురాలు బొనంగి సత్యవతి, సర్పంచ్ పిటా సింహాచలం, కిలో పూర్ణ చంద్రరావు, మెడబోయినా సత్తిబాబు,ఎంపీటీసీ పసుపులేటి నాగమణి,సాంబమూర్తి, నారాయణమూర్తి , రమాదేవి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వేల్పనూరు లో నిరుపేదలకు బాసటగా.సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,



**(వేల్పనూరు ) శ్రీశైలం జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** వేల్పనూరు ,నిరుపేదలకు బాసటగా సిఎం రిలీఫ్ ఫండ్,అండగా నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం వేల్పనూరు గ్రామం నందు నియోజకవర్గానికి చెందిన 24 మంది వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.16,45,960/- లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి,మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి చికిత్స కోసం, అనంతర సహాయం కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం,చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా,సీఎం రిలీఫ్, ఫండ్,నిధులు,అందిస్తున్నామన్నారు. ఈసందర్భంగా, చెక్కులు అర్హులైన వ్యక్తులుఅందుకున్న వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు వారికి,ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, నిజామాబాదు ఎన్వీరానంమెంటల్ ఇంజనీర్ కలెక్టర్ ఆద్వర్యం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా అంతం చేద్దాం" అనే థీమ్ ను యునైటెడ్ నేషన్స్ ప్రకటించిన నేపద్యంలో భూమి, నీరు %ఒ% వాయు సంరక్షణ, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించడం, మొక్కలు నాటడడం ద్వారా పచ్చదనం పెంచడం వంటి కార్యక్రమాల వలన కాలుష్యాన్నితగ్గించవచ్చని అన్నారు. ఒకేసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిర్మూలించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.

# నిజాంసాగర్ బ్యాక్ వాటర్స్ లో ఈతకు వెళ్లి మరణించిన వారిని సందర్శించిన ఎమ్మెల్యే ఎల్లారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులు నిజాంసాగర్ బ్యాక్ వాటర్స్ లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతు అయి చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి గాలింపు చర్యలు చెప్పట్టాలని అధికారులకు ఆదేశించారు. మంగళవారం చనిపోయిన విద్యార్థుల భౌతిక కాయలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యార్థులు చనిపోవడం చాల బాధాకరం అని అన్నారు. చేతికి అందివచ్చిన కొడుకులను కొలిపోయారాని విద్యార్థుల తల్లితండ్రులకు తీరని లోటు అన్నారు. విషయం తెలియగానే తాను తీవ్ర మనస్థాపానికి గురి అయినట్టు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని జిల్ల కలెక్టర్ కు తెలిపారు. ప్రభుత్వం నుండి సహాయం వారి కుటుంబాలకు అందేలా చూస్తాము అని అన్నారు. ఈ కార్యకరంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంలో రేషన్ డీలర్ల అక్రమాలు.. తూకాలలో మోసాలు

కిరాణా సామాన్లను విక్రయిస్తున్న డీలర్లు... సివిల్ సప్లై డిపార్ట్మెంట్...




**రంగారెడ్డి జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిరుపేదల కోసం సన్న బియ్యం పంపిణీ చేస్తూ చేయడంతో ఇదే అదనుగా భావించిన రేషన్ డీలర్ల అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి, ఇలాంటి సమస్యలు ఎక్కువ శాతం శేరిలింగంపల్లి 106 డివిజన్లో చోటు చేసుకున్నట్లు సమాచారం, రేషన్ షాపులలో బియ్యం, కందిపప్పు, ఉప్పు, గోధుమలు చక్కెర కిరోసిన్, విక్రయించాల్సింది పోయి విచ్చలవిడిగా సర్ఫ్ ప్యాకెట్లు, సబ్బులు, షాంపూ ప్యాకెట్లు. ఇతర సరుకులు తీసుకోవాలని అర్హులైన లబ్ధిదారులను హెచ్చరిస్తారు, కేవలం బియ్యం తీసుకుంటే ఈ వస్తువులను ఎవరు తీసుకుంటారని లబ్ధిదారులను ప్రశ్నించడంతో డబ్బులు లేకున్నా కొనుగోలు చేస్తున్నారు, ఇలాంటి సమస్యలు సివిల్ సప్లై డిపార్ట్మెంట్ రంగారెడ్డి జిల్లా వారికి తెలియకపోకుండా గుర్తుచప్పుడు కాకుండా ఈ వ్యవహారాన్ని 106 డివిజన్లో నడిపిస్తున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయంలి



**యర్రగొండపాలెం జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం పట్టణంలోని గాయత్రి హాల్ నందు ఓ నిరుపేద కుటుంబం నివసిస్తున్న వారి పూరి గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోయిన ఘటన తెలుసుకున్న మండల టీడీపీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి నూతన గృహ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా వారికి నిత్యావసర సరుకులు, కూరగాయలతో పాటు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున, నాయకులు కంచర్ల సత్యనారాయణ గౌడ్, మంత్రు నాయక్, షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), గోళ్ళ సుబ్బారావు, వీదేళ్ళ నాగేశ్వరరావు, పూల సుబ్బయ్య, మెడబలిమి అచ్యుతరావు,చేదురి కిషోర్, దొంతా వెంకట్రావు గౌడ్, యక్కలి తిమ్మయ్య, అతుకూరి కిష్టయ్య, పువ్వాడ శ్రీను, మేడం కిరణ్, కొల్లా ధనవంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం



**యర్రగొండపాలెం జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని గాయత్రి సినిమా హాలు సమీపంలో నివాసం ఉటున్న పోలేపల్లి వెంకటేష్ కు చెందిన పూరిళ్లు మంగళవారం వంట చేసే సమయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో రూ.2 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. ఇంటిలో ఉన్న ముఖ్యమైన డాక్యుమెంట్లు, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్ మంటల్లో పూర్తిగా కాలిపోయాయి. అలాగే పొదుపు నిధుల నుండి తీసిన రూ.80,000 నగదు, పొదుపుగా దాచిన బంగారం, బియ్యం, గ్యాస్ సిలిండర్, ఇంటి వస్తువులు, కోట్స్, ఇతర సామాగ్రి మంటలకు ఆహుతయ్యాయి. ఈ ఘటనలో కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడం ఊరటనిచ్చింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఒక సారి మంటలు ఇరుగుపొరుగు ఇళ్లకు వ్యాపిస్తాయేమో అనే ఆందోళన నెలకొన్నప్పటికీ అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించడంతో పెను ప్రమాదం తప్పించారు.సర్వస్వం కోల్పోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

## దళితుల పొలానికి హద్దులు చూపించాలి





**జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ఈ దినము సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మాట్లాడుతున్న హరిజన మారతమ్మ, హరిజన రామదాస్ వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 499లో ప్రభుత్వం ఇచ్చిన 63 సెంట్లు 22 సంవత్సరాలు నుండి సాగు చేస్తున్నారు. ఆ పొలం పైన ఉన్న తలారి వ్యక్తి 10 సెంట్లు దాకా ఆక్రమించుకోవడం జరిగింది. సర్వే చేయడానికి అధికారులు వస్తే తలారుకి అనుకూలంగా సర్వే చేయడం జరిగింది. దళితులని తక్కువ చూపు చూపుతూ అధికారులు నిర్లక్ష్యం వ్యక్తం చేస్తున్నారు. అందుకు సర్వే నంబర్లు ఉన్నటువంటి 63 సెంట్లు చూపించాలని అధికారులను కోరారం. ఆక్రమించుకున్న తలారి వ్యక్తిపై వారిపై చట్టపరమైన చర్యలు అధికారాలను తీసుకోవాలని కోరారు.

## అన్నదాత సుఖీభవ పథకానికి 15 ,006 దరఖాస్తులు అప్రూవల్

వ్యవసాయ అధికారిని" డి ఉమాదేవి"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులుకి అందించే అన్నదాత సుఖీభవ పథకానికి 17614 దరఖాస్తులు అందాయని మండల వ్యవసాయ అధికారి డి ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తుల్లో 15 వేల ఆరు దరఖాస్తులను అప్రూవల్ చేయడం జరిగిందని తెలిపారు. వివిధ సమస్యల కారణంగా 285 మండల రెవెన్యూ అధికారులకు పంపించడం జరిగిందని అన్నారు అలాగే. మృతి చెందిన వారిని, ప్రభుత్వ ఉద్యోగులను, వివిధ కారణాల రీత్యా 2323 మంది అన్నదాత సుఖీభవ పథకానికి దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని వ్యవసాయ అధికారి డి ఉమాదేవి తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తాటాకు ఇల్లు దగ్ధం

2లక్షల రూపాయలు ఆస్తి నష్టం.



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తాటాకు ఇల్లు దగ్ధం అయ్యింది. ఈ కారణంగా దాదాపు రెండు లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. కొయ్యూరు మండలం బంగారంపేట పంచాయితీ శివారు కొత్తబంగారంపేట లో మంగళవారం మధ్యాహ్నం ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో విద్యుత్ స్తంభం నుంచి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యింది. దీంతో పక్కనే ఉన్న ఇళ్ళు అంటుకుని ఇళ్ళు పూర్తిగా దగ్ధం అయినట్టు భాదితులు చింతా వరహాలు తెలిపారు. ఇంట్లో బీరువా, ఫర్నిచర్, విలువైన కాగితాలు , కొంత నగదు, బట్టలతో పాటు ఇళ్ళు మొత్తం కాలి బూడిద అయినట్టు భాదితుడు వరహాలు తెలిపారు. ప్రమాద సమాచారాన్ని స్థానిక వి ఆర్ ఓ జోగులమ్మ తహసీల్దార్ కు తెలియజేసి నట్టు తెలిపారు. నిరుపేద అయిన భదితుడు వరహాలు ఇళ్ళు విద్యుత్ సార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం అయిన నేపథ్యంలో భాదితునికి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సర్పంచ్ కూరుజు పెంటమ్మ, వైస్ సర్పంచ్ , టీడీపీ నాయకులు పాంగి రాజబాబు, తదితరులు తహసీల్దార్, సంబధిత అధికార్లు ను కోరారు.

## తెలుగుదేశం పార్టీ నాతవరం మండలం

నాతవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ముఖ్య ఆహ్వానం



**జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** సైకో పాలన పోయి కూటమి ప్రభుత్వం ఏర్పడి జూన్ 4వ తారీఖుకి ఏడాదైన సందర్భంగా రేపు మండల కేంద్రమైన నాతవరం గ్రామంలో గల బస్ స్టేషన్ వద్ద మండల నాయకుల ఆధ్వర్యంలో 'సుపరిపాలన వచ్చి ఏడాది' పేరుతో కూటమి విజయాన్ని ఒక పండుగలా వేడుకలు ఘనంగా నిర్వహించబడును కావున.. మన నాతవరం మండలంలోని అన్ని పంచాయతీల నుండి సాయంత్రం 6 గంటల కల్లా సుమారు పదిహేను మందికి తగ్గకుండా ఈ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా కోరుచున్నాము.

## అయ్యప్ప స్వామి దేవాలయ శంకుస్థాపనకు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు ఆహ్వానం



**చిలకలూరిపేట జూన్ 03( అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండలం, గణపవరం గ్రామ జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ, మరియు అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గురువారం మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో కలిశారు. గణపవరం గ్రామంలో నిర్మించనున్న అయ్యప్ప స్వామి దేవాలయం నూతన శంకుస్థాపన మహోత్సవానికి రావాలని ఈ సందర్భంగా వారు ప్రత్తిపాటి పుల్లారావును సాదరంగా ఆహ్వానించారు. ఈ నెల జూన్ 5, 2025 గురువారం ఉదయం 7:52 నిమిషాలకు అయ్యప్ప స్వామి దేవాలయం నూతన శంకుస్థాపన మహోత్సవం జరగనుంది. ఈ ఆలయ నిర్మాణానికి స్థల దాతలు దివంగత మండలనేని లక్ష్మయ్య కాగా, వారి కుమారులు మండలనేని శ్రీనివాసరావు, మండలనేని వెంకటేశ్వర్లు, మరియు మండలనేని సుబ్బారావు ఈ నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ శంకుస్థాపన మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## సిద్ధి గణపతి, అభయాంజనేయస్వామి వార్ల గ్రామోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి





శ్రీ సిద్ధిగణపతి, శ్రీ అభయాంజనేయస్వామి, సీతలాంబ తల్లి బొడ్డురాయి ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా తలపెట్టిన గ్రామోత్సవాన్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. మంగళవారం యడ్లపాడు మండలం జగ్గాపురంలో జరిగిన గ్రామోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి ప్రజలతో కలిసి స్వామివార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన హోమంలో పాల్గొని అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతం ప్రతిష్ఠా మహోత్సవ ఏర్పాట్లపై గ్రామస్తులు, కార్యక్రమాల నిర్వాహకులతో మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, స్వామివార్ల అనుగ్రహం లభించేలా శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్ధంగా ప్రతిష్టామహోత్సవం నిర్వహించాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, ముద్దన నాగేశ్వరరావు, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కందిమళ్ళ రఘురామారావు, సుబ్బారావు, శంకర్రావు, గట్టినేని విజయ్ సాయి, పోపూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ముద్దన పార్థసారథి, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే..కూటమి ప్రభుత్వం నిధులిచ్చింది : మాజీమంత్రి ప్రత్తిపాటి



ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధుల విడుదల..

వివిధరకాల పనులకు రూ.9.45కోట్లు

మంజూరు చేస్తూ ఉత్తర్వులు

నియోజకవర్గ ప్రజల తరుపున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని ఏరియా వైద్యశాల (100 పడకల ఆసుపత్రి) అభివృద్ధికి సంబంధించిన నిధుల మంజూరు ఉత్తర్వులు వెలువడటం సంతోషంగా ఉంది. గత అసెంబ్లీ సమావేశాల్లో రైతుల సమస్యలతో పాటు ఆసుపత్రి అభివృద్ధి ఆవశ్యకతను, రోగుల ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. ఆనాడే శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తాను అడిగిన ప్రశ్నలకు వైద్యారోగ్య శాఖమంత్రి సత్యకుమార్ స్పందించారు. ప్రాధాన్యతల ప్రకారం వీలైనంత త్వరగా నిధులు విడుదలయ్యేలా చూస్తామని మంత్రి చెప్పడం జరిగింది. ఆ క్రమంలో భాగంగా తాజాగా ప్రభుత్వం నుంచి రూ. 9.45కోట్లు విడుదలైనట్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఏరియా ఆసుపత్రిలోని సమస్యలు, రోగుల ఇబ్బందులపై గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. ప్రజలు, వైద్యసిబ్బంది ఎన్నిసార్లు సమస్యల గురించి చెప్పినా, గత పాలకులు పట్టించుకోలేదు. కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక సమస్య నా దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియచేశాను. చేపట్టాల్సిన పనుల వివరాలతో సమగ్ర నివేదిక తయారుచేసి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖాధికారులకు అందించడం జరిగింది.

**చేయబోతున్న అభివృద్ధి పనులు...**

ఆ నిధులతో ఆసుపత్రి కాంపౌండ్ వాల్ పాటు, ఆసుపత్రిలో అంతర్గత సీ.సీ.రోడ్ల నిర్మాణం చేపట్టబోతున్నాం. అలానే అంబులెన్స్ షెడ్, పార్కింగ్ షెడ్, బ్లడ్ బ్యాంక్ దోభీ ఘాట్ల నిర్మాణంతో పాటు. పాతభవనం మరమ్మతులు చేపట్టబోతున్నాం. అలానే వైద్యపరికరాలు, జనరేటర్, మోడర్న్ కిజెన్ ఏర్పాటు చేయనున్నాం. ఈ పనులన్నీ సకాలంలో పూర్తిచేసి, ఆసుపత్రి సిబ్బంది... రోగులకు అందుబాటులోకి తీసుకొస్తాం. ప్రజల ఇబ్బందులను గ్రహించి ఆసుపత్రి అభివృద్ధిపనులకు నిధులు మంజూరుచేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం" అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలియచేశారు.

## నేడు వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతం చేయాలి

మండల పార్టీ అధ్యక్షుడు ఎం జగ్గు బాబు



**వేపాడ జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలకు నిరసనగా నియోజకవర్గ కేంద్రం శృంగవరపు కోటలో మాజీ ఎమ్మెల్యే కడపండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపడుతున్న వెన్నుపోటు దినం కార్యక్రమంను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎం.జగ్గుబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన వేపాడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు హామీలిచ్చి, వాటిని గాలికి వదిలేసి, చంద్రబాబు నాయుడు చేసిన మోసాలకు అరాచకాలకు అన్యాయాలకు నిరసనగా ఈ వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున మండలంలో ఉన్న 29గ్రామ పంచాయతీలో గల పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ వైసీపీ సీనియర్ నాయకులు వేచలపు వెంకట చినరాము నాయుడు మాట్లాడుతూ నాడు ఎన్నికల ముందు నియోజకవర్గ ప్రజలకు అనేక హామీలు ఇవ్వడంతో పాటు ఎస్.కోటనియోజకవర్గంని విశాఖ జిల్లాలో కలుపుతామని ప్రస్తుత ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి విశాఖ ఎంపీ శ్రీభరత్ లు హామీలిచ్చి ఎన్నికలలో గెలుపొందిన తర్వాత నేడు ఆ ఊసే ఎత్తకపోవడం దారుణం అన్నారు. కావున ఇలాంటి మోసాలు చేసిన ప్రభుత్వం తీరుకు నిరసనగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైసిపి జిల్లా నాయకులు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఈ వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని చేపట్టడంజరుగుతుందన్నారు. కావున ప్రతి గ్రామంలో ఒక్కొక్క బూతుకి 20మంది కార్యకర్తలకు తగ్గకుండా శృంగవరపు కోటలో చేపట్టబోయే ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ముందుగా వెన్నుపోటు దినం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ శానాపతి అప్పారావు, వైస్.ఎం పిపి అడపా ఈశ్వరరావు, అరిగిపాలేం ఎంపిటిసి తొండవరపు వెంకటరమణ, సోంపురం సర్పంచ్ మురిపిండి గంగరాజు, చామలాపల్లి సర్పంచ్ కోలా సతీష్, వైసీపీ నాయకులు దండుపాటి సత్తిబాబు, కోటం శెట్టి గణపతి, కిలపర్తి మురళి తదితరులు పాల్గొన్నారు.

## విభజన హామీలు సాధిస్తేనే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అని మరువొద్దు.



మేడా శ్రీనివాస్ , అభిప్రాయం వ్యక్తం చేసారు,

జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం (జె డి ఎఫ్) ..



**రాజమహేంద్రవరంబీ అఖండ భూమి: జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ కు విభజన హమీల సాధనకై జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం(జె డి ఎఫ్ ) ఆధ్వర్యంలో గుంటూరు జనచైతన్య వేదిక హాలు నందు జె డి ఎఫ్ కార్యదర్శి అవధానుల హరి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జె డి ఎఫ్ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ ప్రసంగించారు . ఈ సమావేశంలో ముఖ్యులుగా పాల్గొన్న సర్వశ్రీ మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నేత ఎన్. తులసి రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు,సి పి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు , వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి , ప్రముఖ ఆడిటర్ మల్లికార్జున రావు , ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి అధ్యక్షులు పెళ్ళకూరు సురేంద్ర రెడ్డి , ప్రముఖ వైద్యులు డాక్టర్ టి. సేవాకుమార్ ల సమక్షములో మోదీ సర్కార్ ఆంధ్రప్రదేశ్ కు ద్రోహం చేస్తుంది . మన రాష్ట్రం నుండి మోదీ ని ప్రశ్నించి సాధించుకునే దమ్మున్న పాలకులు లేకపోవటం ఆంధ్రుల దురదృష్టం. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆంధ్ర రాష్ట్రంలో ఒక రాజకీయ ప్రత్యామ్నాయం అవసరం వుందని పెద్దలు గమనించాలి. ఆ దిశగా రాజకీయ కార్యాచరణ సిద్ధం చేయాలని , అదే విధంగా విభజన హామీల్లో ప్రధాన మైనది కాకినాడ పెట్రో కెమికల్ కంప్లెక్స్ కోసం పార్లమెంట్ లో గళమెత్తక పోవటం బాదాకారం . గోదావరి జిల్లాల్లో అత్యంత విలువైన సంపద గల సహజ వనరుల లాబాల్లో 12 వ ఆర్థిక సంఘం నివేదిక ప్రకారం లాభాల్లో 50 % ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేటాయించాలని , కృడాయిల్ ముడి సరుకు క్షేత్రాలు గోదావరి జిల్లాల్లో ఉండగా ఓ ఎన్ జి సి రీజనల్ ప్రధాన కార్యాలయం చెన్నై లో ఉండటం ప్రధాన తప్పిదంగా బావించి ఓ ఎన్ జి సి రీజనల్ ప్రధాన కార్యాలయంను రాజమండ్రి కి తరలించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని పెద్దల సమక్షంలో జె డి ఎఫ్ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ కోరారు ..

## రోడ్డు ప్రమాద ఘటనపై మాజీ ఎంపీ భరత్ దిగ్భ్రాంతి

-రఘునాథపురంలో మృతుల కుటుంబాలకు పరామర్శ





**రాజమహేంద్రవరం, జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం పట్ల మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఈ ఘటన బాధాకరమన్నారు. ప్రాణాలు కోల్పోయినవారిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉండడం, ముఖ్యంగా కవలల బంధం విడిపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. సోమవారం సాయంత్రం కాకినాడ నుంచి కారులో వస్తుండగా వడిశలేరు సమీపంలో ఆయిల్ ట్యాంకర్ ని ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. కారులో ఉన్న రఘునాథపురం గ్రామానికి చెందిన రేలంగి శివన్నారాయణ (40), ఆయన భార్యరేలంగి దేవి లలిత (34), వారి కవల పిల్లల్లో వర్షిత(13) , అలాగే శివన్నారాయణ బావమరిది కవలగొయ్యికి చెందిన తీగిరెడ్డి శివ(30), అతడి కుమార్తె తీగిరెడ్డి సాన్వి(4) ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన శివన్నారాయణ కవల పిల్లల్లో మరోకుమార్తె హర్షిత (13), తీగిరెడ్డి శివ భార్య తీగిరెడ్డి భవాని (26) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషాద దుర్ఘటన గురించి తెలుసుకున్న మాజీ ఎంపీ భరత్ మంగళవారం ఉదయం రఘునాథ పురం వెళ్లి, శ్రద్ధాంజలి ఘటించారు. మృతుల కుటుంబాలను పరామర్శించి, ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మునిసిపల్ కార్పొరేషన్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక




**రాజమహేంద్రవరం జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి చెత్త నుండి విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటగా రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని గౌరవనీయులు శ్రీ పి. నారాయణ, పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరావతి వారిని కోరుతూ రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ కి వినతి పత్రం ఇచ్చినారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.కె. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కర్నూలు మరియు కడపలలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు పెడతారని ప్రభుత్వం ప్రకటించిందని చెబుతూ రాజమహేంద్రవరంలో 2027 వ సంవత్సరంలో గోదావరి నది కి పుష్కరాలు వస్తున్నాయి. దానివలన లక్షలాది మంది ప్రజలు రాజమహేంద్రవరం నగరానికి రావడం జరుగుతుంది. దాని ద్వారా ఎంతో చెత్తాచెదారాలు, వేస్టు వస్తుంది. అందువలన రాష్ట్రంలో ముందుగా మొదటిదిగా రాజమహేంద్రవరం నగరంలో చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు మొదటిగా పెట్టవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని దీనివలన గోదావరి నది కాలుష్యం కూడా తగ్గడానికి కారణమవుతుందని అందువలన పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మాత్యులు దీని మీద ప్రత్యేక శ్రద్ధని కనపరిచి చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ను మొదటగా రాజమహేంద్రవరం నగరంలో పెట్టాలని కోరారు.

## మలేరియా అంతం – మనతోనే సాధ్యం

పీహెచ్సీ వైద్యాధికారి ఎం.వేణు




**వేపాడ జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** సీజనల్ వ్యాధులలో భాగంగా వచ్చే మలేరియా వ్యాధి అంతం మనతోనే సాధ్యమని వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.వేణు అన్నారు. మంగళవారం వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మలేరియా నివారణ మాతోత్సవాల సందర్భంగా మలేరియా పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి మానవ మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఎం. వేణు మాట్లాడుతూ ఎవరికైనా చలి జ్వరం వచ్చినట్లయితే రక్త పరీక్ష చేయించుకొని, మలేరియా అవునా కాదా అని నిర్ధారన చేయించుకున్నచో దాన్ని అనుసరించి చికిత్సలు అందజేస్తామన్నారు. మలేరియా నివారణ మన ఆంధ్ర బాధ్యత అనే ప్రతి శుక్రవారం వీటిపై గ్రామాల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడాలని నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి ఏ. సంజన, హెల్త్ సూపర్వైజర్ వివి రమణ, ఎన్ ఎల్ హెచ్ పి ఓ, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వేల్పూరు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నాణ్యమైన విత్తనాల పంపిణీ.



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలోని. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా ఒక్కో గ్రామానికి ముగ్గురు రైతుల చొప్పున వరి మరియు పెసర విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆల్దాస్ జానయ్య గారు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. రైతులని నాణ్యతలేని విత్తనాలు అమ్మినట్లయితే ఫర్టిలైజర్ షాప్ యజమానిపై కేసు పెట్టి జైలుకి పంపడం జరుగుతుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి గారు, మండల వ్యవసాయ అధికారిని ఎస్.శృతి గారు, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల రుద్రూర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జయప్రకాష్ గారు, ఏం సి డైరెక్టర్ బొంబాయి గంగాధర్, ఏఈవోలు మరియు వేల్పూర్ గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 04-06-2025

# ప్రజల వైద్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

- ఇంతవరకు 128 మందికి సీఎం సహాయ నిధి నుంచి రూ. కోటి 74 లక్షలు అందించా
- మరికొంతమందికి త్వరలో అందిస్తాం
- 12న తల్లికి వందనం, త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాజమండ్రిలో ఒక్కరికి కూడా సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంతవరకు తాను 128 మందికి రూ. కోటి 74 లక్షలు అందేలా చేసినట్లు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. మంగళవారం తిలక్ రోడ్డులోని రెడ్డీస్ కన్వెన్షన్ హాలులో లబ్ధిదారులకు కూటమి నాయకులతో కలిసి 42 మందికి సుమారు రూ. 23 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా 46 ఫైల్స్ పెండింగ్లో ఉన్నాయని, త్వరలో వాటిని కూడా శాంక్షన్ చేయిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని వారికి సీఎం సహాయ నిధి ద్వారా ఇలా ఆర్థిక సహాయం అందేలా తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయడం జరుగుతుందని, ఈనెల 12న తల్లికి వందనం, త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం అందుబాటులోకి తీసుకు వస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకంలో నగదు జమ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. కూటమి పాలనలో మహిళలకు రక్షణ, భద్రత కల్పిస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, పిక్కి నాగేంద్ర, జనసేన రాజమండ్రి కార్పొరేషన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్, టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు, బుడ్డిగ రాధా, కొయ్యల రమణ, నల్లం శ్రీను కిలపర్తి శ్రీనివాస్, బుడ్డిగ రవి, దాస్యం ప్రసాద్, మొకమాటి సత్యనారాయణ, కప్పల వెలుగు కుమారి, రాచపల్లి ప్రసాద్, కడలి రామకృష్ణ, బేసరి చిన్న, మళ్ళ వెంకట్రాజు, మరుకుర్తి రవి యాదవ్ తురకల నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదు



- వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారు
- కార్డుదారులకు సరుకుల పంపిణీ వేగవంతంగా పూర్తి చేయాలి
- రేషన్ సరుకుల పంపిణీలో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు కలెక్టరేట్ జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ంషన్ సరుకుల కోసం 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదని, వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఆర్డీవోలు, తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఎఫ్ పి షాపుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదు అని, వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారు అని గ్రామాల్లో ప్రచారం చేయించాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు..సెక్రటేరియట్ సిబ్బందితో చెప్పించాలని, అలాగే గ్రామాల్లో టాం టాం వేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉదయం 8 గంటలకు ఎఫ్ పి షాపులను తప్పనిసరిగా ఓపెన్ చేయించాలని, తద్వారా పనులకు వెళ్ళే వారు ఉదయమే వచ్చి సరుకులు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.. కార్డుదారులకు రేషన్ సరుకుల పంపిణీ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు. సరుకుల పంపిణీలో కర్నూలు డివిజన్ వెనుకబడి ఉందని, పురోగతి చూపించాలని కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు అలాగే మండలాల వారీగా ఓర్వకల్, మద్దికెర, ఆదోని, కర్నూలు అర్బన్, సి బెళగల్, కృష్ణగిరి మండలాలు సరుకుల పంపిణీలో వెనుకబడి ఉన్నాయని, వేగవంతంగా పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు. మద్దికెర మండలంలో సరుకుల పంపిణీ లో పూర్తిగా వెనుకబడి ఉండడంపై సిఎస్ డిటి కి షో కాజ్ నోటీస్ జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్లు రేషన్ షాపులు తిరిగి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ఆదేశించారు..సచివాలయ సిబ్బంది ఒకరిని సచివాలయానికి ఒక నోడల్ ఆఫీసర్ గా నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి 5 రోజులు తహసీల్దార్లు ప్రతి రోజు ఎఫ్ పి డీలర్లతో సమీక్ష చేయాలని సూచించారు..రేషన్ సరుకుల పంపిణీలో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని, ఫిర్యాదులు వస్తే డీలర్ల మీద చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తేదీ లోపు 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారుల ఇంటి వద్దకే వెళ్లి సరుకుల పంపిణీ పూర్తిచేయాలన్నారు.. ఆ మేరకు తహసీల్దార్లు, పౌరసరఫరాల అధికారులు చర్యలు తీసుకోవాలని జేసి ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, డీఎస్ఓ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం












## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ప్రతినిధి జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** యోగా తో వేసి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది యోగభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 21 వ తేది నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో కర్నూలు జిల్లా లో 10 లక్షల మంది పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. యోగాంధ్ర లో భాగంగా ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లు, ట్రైనర్ లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయన్నారు..ప్రస్తుతం గ్రామ స్థాయిలో పోటీ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలలో యోగా నిర్వహించాలనే థీమ్ లో భాగంగా ఈరోజు ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద యోగా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు.. జూన్ 12 వ తేదీన కొండారెడ్డి బురుజు వద్ద, జూన్ 18 వ తేదీన మంత్రాలయం లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.. అదే విధంగా 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో జూన్ 17వ తేదీన కర్నూలు లో యోగా కార్యక్రమం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యం చాలా బాగుంటుందన్నారు.. ప్రతి ఒకరు యోగా చేసి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.. ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని జిల్లా లో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21 వ తేదీన వైజాగ్ లో నిర్వహించనున్న యోగా దినోత్సవం కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పాల్గొంటున్నారన్నారు.. ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు




కేటాయించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. యోగా గురించి దేశంలో ఉన్న ప్రజలందరికీ తెలియజేయాలి, అందర్నీ యోగాలో భాగస్వామ్యులు చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్, యోగా గురువులు ముని స్వామి, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో యోగా ప్రోటోకాల్ ప్రకారం దాదాపు గంట సేపు యోగాసనాలు వేయించారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ బేగం, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఓర్వకల్లు పొదుపు ఐక్య సంఘం అధినేత విజయ భారతి, ఓర్వకల్లుఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సాగర్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా.ప్రసాద్, యోగాభ్యాసకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుందరీకరణను పాడు చేస్తే కఠిన చర్యలు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు కార్పొరేషన్ జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** నగరంలో కూడళ్లపై, డివైడర్లపై, ప్రభుత్వ ఆస్తులపై, గోడలపై, పోస్టర్లు, బ్యానర్లు అతికించినా, రాతలు రాసినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మరోసారి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ప్రధాన కూడళ్లలపై, డివైడర్ల మధ్యలోని స్తంభాలపై, గోడలపై బ్యానర్లు, ప్రైవేటు సంస్థల, సినిమా పోస్టర్లు అతికించడం, రాతలు రాయడం కారణంగా లక్షలాది ప్రజాధనంతో చేపట్టిన సుందరీకరణ పాడు అవుతుందని, కావున రాజకీయ పార్టీలు, మతపరమైన సంస్థలు, ఇతర ప్రైవేటు సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. దీనిని ఎవరైనా అతిక్రమించి నగర సుందరీకరణకు పాడు చేస్తే, వారిపై మున్సిపల్ కౌన్సిల్ సి.ఆర్.నెం: 78 ప్రకారం భారీ జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

# ట్రాఫిక్ రూల్స్ పై , సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన

- ప్రజల్లో అవగాహన తేవడం, అప్రమత్తం చేయడమే లక్ష్యం.
- డిజిటల్ వాహన%శీ% ద్వారా అవగాహన.




**కర్నూలు క్రైమ్ జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ ఆధ్వర్యంలో మంగళ వారం కర్నూల్ రాజ్‌విహార్ సర్కిల్‌లో, ఆర్ఎస్ రోడ్ లో డిజిటల్ వాహనం ద్వారా ఎల్ఈడీ స్క్రీన్‌తో ట్రాఫిక్ రూల్స్ పై, హెల్మెట్ గురించి , సైబర్ నేరాల బారిన పడకూడదని కర్నూల్ ప్రజలకు డిజిటల్ వాహనం ద్వారా వీడియోలను ప్రదర్శన చేసి అవగాహన కల్పించారు. రోజూ రోజూ కూ సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోని వారు, చదువుకున్నవాళ్ళు కూడా ఇద్దరూ సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతున్నారన్నారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు , తక్కువ డబ్బులు పెట్టుబడి పెడితే అధికంగా డబ్బు ఇస్తామని, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ , తదితర సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించారు. రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో/ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ %UPI% ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ ... %APK%/ లింక్ / మెసేజీ ఫ్రాడ్... %AEPS% ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయించి వివరిస్తున్నారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి... సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తున్నారు. సైబర్ మోసగాళ్ళ బారిన పడ్డార వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు టౌన్ జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో తాగునీటి సరఫరా అంశంపై ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు,మున్సిపల్ కమిషనర్ లు, ఈ వో ఆర్డీ లు తదితరులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటికి సంబంధించి జూలై మాసం వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి, జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవో లు, మున్సిపల్ కమిషనర్ల ను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ లో ఎన్ని హ్యాబిటేషన్ లు ఉన్నాయి? సమస్యాత్మకంగా ఎన్ని హ్యాబిటేషన్ లు ఉన్నాయి? ఎన్ని హ్యాబిటేషన్ లలో నీటి సంబంధిత పథకాలు సక్రమంగా పని చేస్తున్నాయి? ఎన్ని హ్యాబిటేషన్ లలో నీటి సంబంధిత పథకాలు సరిగా పని కావడం లేదనే విషయాలను వెరిఫై చేసుకోవాలని కలెక్టర్ ఆర్డీఓ లను ఆదేశించారు..మండలాల వారీగా ఎంపిడిఓ లు కూడా సంబంధిత అధికారులతో సమీక్ష లు నిర్వహించుకుని తాగునీటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్తికొండ డివిజన్ కి సంబంధించి ఆస్పరి మండలం జోహరాపురం గ్రామంలో ప్రజలు మురుగు నీరు ఉపయోగిస్తున్నారనే ప్రతికూల వార్త వచ్చి చాలా రోజులు అయిందని, ఆ గ్రామాన్ని సందర్శించి వెంటనే నివేదిక సమర్పించాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిపిఓ లను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ డివిజన్ లో ఈ విధంగా హ్యాబిటేషన్లు ఉన్నాయి, సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ లు ఎక్కడెక్కడ ఉన్నాయి, అవి ఎక్కడ పని చేస్తున్నాయి, ఎక్కడ పని చేయడం లేదు , ఎస్ ఎస్ ట్యాంక్ ల ద్వారా ఎంతవరకు నీరు వచ్చే అవకాశం ఉంది, హ్యాండ్ పంప్ లు ఎన్ని పని చేస్తున్నాయనే వివరాలను కలెక్టర్ కు వివరించారు.. ఇదే విధంగానే సంబంధిత అధికారులు యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకుని అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.. సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ కి సంబంధించిన రిపైర్ లు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యలకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాల పై ఎంపిడిఓ లు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ లతో కలెక్టర్ సమీక్షిస్తూ సమస్యలు పరిష్కరించారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నాగేశ్వరరావు, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, అన్ని మండలాలు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

# రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు టౌన్ జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆసుపత్రి యాజమాన్యాలను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు ఉచితంగా వైద్యం అందించే పథకమని, రోగుల నుండి డబ్బు తీసుకోవడం సముచితం కాదని హితవు పలికారు. ఆసుపత్రి యాజమాన్యాలు రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నట్లు ఐ వి ఆర్ ఎస్ ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణలో తేలిందన్నారు.. నగరంలోని సంజీవిని హాస్పిటల్, సుఖీభవ హాస్పిటల్, కర్నూలు హార్ట్ అండ్ బ్రెయిన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుండి డబ్బులు తీసుకుంటున్నట్లు ప్రజల నుండి ఎక్కువ ఫిర్యాదులు అందాయన్నారు. ఈ హాస్పిటల్ లపై ఫిర్యాదులు నిజమా, కాదా అని ఎంక్వయిరీ చేయాలని, నిజమైతే వీటిని డీఎంపానెల్ మెంట్ చేయాలని కలెక్టర్ డి ఎం హెచ్ వో ను ఆదేశించారు. ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ ఆసుపత్రుల యాజమాన్యాలకు సూచించారు.. ఆయా అస్పత్రుల్లో రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నారా అని రోగుల నుండి ఫీడ్బ్యాక్ తీసుకోవాలని కలెక్టర్ యాజమాన్యాలకు సూచించారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద మందులను బయట తీసుకోవాలని రాయకూడదని, ఉచితంగా అస్పత్రులే ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. రోగి డిశ్చార్జ్ అయిన తర్వాత కూడా ఆరోగ్య పరిస్థితులను ఫాలోఅప్ చేయాలని, అలాగే ఫాలో అప్ మెడిసిన్స్ కూడా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రులపై వస్తున్న ఫిర్యాదులకు సంబంధించి డిఎంహెచ్ఓ, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ నెలలో ఒకసారి సమావేశం నిర్వహించుకొని ఫిర్యాదులపై వివరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డా.ఎంవిఎన్ఎస్వి.భాస్కర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ఇన్చార్జి జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఇంఛార్జి డిసిహెచ్ఎస్ డా.రామకృష్ణ, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# 5వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టండి


టెలికాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల కలెక్టరేట్ జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తేదీన పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డీఓలు, డిప్యూటీ సీఈఓ, మున్సిపల్ ఇంజనీర్లు, ఎంపిడిఓలు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓలు, స్పెషల్ ఆఫీసర్లను కలెక్టర్ ఆదేశించారు. 489 గ్రామ పంచాయతీల్లో ప్రతి గ్రామ పంచాయతీలో 200 నుండి 250 మొక్కల చొప్పున లక్ష మొక్కలను నాటాలన్నారు. ఐదు మున్సిపాలిటీల పరిధిల్లో 30వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి పాఠశాలకు 30 మొక్కల చొప్పున 1300 ప్రభుత్వ పాఠశాలల్లో 39 వేల మొక్కలను నాటేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 21 ప్రభుత్వ కళాశాలల ఆవరణంలో 50 మొక్కల చొప్పున వెయ్యి మొక్కలు నాటించేందుకు చర్యలు తీసుకోవాలని డీవీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సాంఘిక సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమ, రెసిడెన్షియల్ వసతి గృహాల్లో 5వేల మొక్కలు నాటేలా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ, మైనింగ్ శాఖలలో 15 వేల మొక్కలు నాటేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో 30 వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఇరిగేషన్ తదితర అనుబంధ రంగాల్లో కెనాల్ బండ్స్, పొలాల గట్ల మీద మొక్కలు పెంచేలా చూడాలన్నారు. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో 40 వేల మొక్కలు నాటేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ డిఎఫ్ఓ లను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా హౌసింగ్ కాలనీలలో ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి 20వేల లక్ష్యాన్ని పూర్తి చేయాలని హౌసింగ్ పిడిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో 10 వేల మొక్కలు నాటాలన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, నేషనల్ హైవే పరిధిలో ఉన్న వసతి గృహాల్లో 5 వేల మొక్కలు నాటాలన్నారు. అదే విధంగా అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాల ఆవరణలలో 75 వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# సీటు వద్దకే భోజనం.. ఇక ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కూడా.. ఐఆర్‌సీటీసీ కొత్త సర్వీస్



ఆన్‌లైన్‌లో ఆహారం బుక్ అవుతుంది. మీరు వెబ్‌సైట్ ద్వారా స్టాండర్డ్ మీల్ లేదా రైల్ నీర్‌ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. చెల్లింపు డిజిటల్‌గా ఉంటుంది. నగదు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆహారం నిర్ణీత ధరకే లభిస్తుంది. అధిక ఛార్జీలు ఉండవు. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల కోసం గొప్ప, సౌకర్యవంతమైన సేవను ప్రారంభించింది. ఈ ఇ-ప్యాంట్రీ సేవ ఇప్పుడు రైలు సీట్లలో ప్రయాణికులకు శుభ్రమైన, సకాలంలో ఆహారాన్ని అందిస్తుంది. గతంలో ప్రీమియం రైళ్లలో మాత్రమే ఆహారం కోసం ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఈ సౌకర్యం మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కూడా ప్రారంభించారు. ప్రయాణ సమయంలో అధిక ఛార్జీలు, అనధికార విక్రేతలు, నాణ్యత లేని ఆహారం గురించి తరచుగా ఫిర్యాదు చేసే ప్రయాణికులకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. నాణ్యమైన ఆహారంతో పాటు బడ్జెట్ ధరల్లోనే లభించనుంది. ఈ-ప్యాంట్రీ అనేది ప్రారంభించిన డిజిటల్ భోజన బుకింగ్ సౌకర్యం, ఇది మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణికుల సీటు వద్ద భోజనం అందిస్తుంది. కన్ఫర్మ్, లేదా పాక్షికంగా ధృవీకరించిన టిక్కెట్లు ఉన్న ప్రయాణికులు ఈ సేవను పొందవచ్చు. ప్యాంట్రీ కార్ అందుబాటులో ఉన్న రైళ్లలో ఈ సేవ వర్తిస్తుంది.

**500 రూపాయల నోట్లు కూడా రద్దు అవుతాయా..? ఇవే 3 పెద్ద కారణాలు**

**సేవను ఎలా ఉపయోగించాలి?**

టికెట్ బుక్ చేసుకునేటప్పుడు లేదా తరువాత బుక్ చేసిన టికెట్ హిస్టరీ విభాగానికి వెళ్లి ఇ-ప్యాంట్రీ ఆప్షన్‌ను ఎంచుకోండి. బుకింగ్ తర్వాత, మీకు లేదా ఇమెయిల్ ద్వారా మీల్ వెరిఫికేషన్ కోడ్ అందుతుంది. ప్రయాణ రోజున మీ %వీఎజ% కోడ్‌ను చూపించడం ద్వారా మీ సీటు వద్ద భోజనం పొందండి.

**ఈ-ప్యాంట్రీ సేవ ముఖ్య లక్షణాలు:**

ఆన్‌లైన్‌లో ఆహారం బుక్ అవుతుంది. మీరు వెబ్‌సైట్ ద్వారా స్టాండర్డ్ మీల్ లేదా రైల్ నీర్‌ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. చెల్లింపు డిజిటల్‌గా ఉంటుంది. నగదు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆహారం నిర్ణీత ధరకే లభిస్తుంది. అధిక ఛార్జీలు ఉండవు. %×=జుజ% లైసెన్స్ పొందిన విక్రేతలు మాత్రమే ఆహారాన్ని అందిస్తారు. %వీఎజ% కోడ్ ద్వారా గుర్తింపును నిర్ధారించడం, సరైన ప్రయాణికుడికి ఆహారాన్ని డెలివరీ చేయడం. ప్రతి ఆర్డర్, పన్ను సమ్మతి డిజిటల్ పర్యవేక్షణ ఉంటుంది. ఆహారం డెలివరీ కాకపోతే డబ్బులు రీఫండ్ అవుతుంది. దానికి సంబంధించిన సమాచారం %వామీ%/ఇమెయిల్/వాట్సాప్ ద్వారా ప్రయాణికుడికి అందుతుంది ఈ సేవ భారతదేశంలోనే అత్యంత దూరం ప్రయాణించే రైలు వివేక్ ఎక్స్‌ప్రెస్ (22503/04)తో ప్రారంభించింది. రాబోయే 60 రోజుల్లో మరో 25 రైళ్లలో (100 రాక్‌లు) ఇది అమలు చేయనున్నారు. ఇది విజయవంతం అయిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న ఇతర మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రవేశపెట్టనున్నారు.

# 1000 యూట్యూబ్ వ్యూస్‌కు ఎంత ఆదాయం




ఆదాయాలను చాలా విషయాలు ప్రభావితం చేస్తాయి. అతి పెద్ద తేడా ఏమిటంటే ప్రేక్షకుల దేశం. అమెరికన్, యూరోపియన్ ప్రేక్షకులకు చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, భారతదేశంలో ఇది చాలా తక్కువగా ఉంది. అదే సమయంలో వీడియో అంశం కూడా ముఖ్యమైనది. ఆర్థికం, సాంకేతికత.. నేటి డిజిటల్ యుగంలో వినోదం, ఆదాయానికి ఒక ప్రధాన వేదికగా మారింది. ఎవరైనా తమ ఆసక్తి లేదా నైపుణ్యం వీడియోను ఇంటి నుండే సృష్టించి లో అప్‌లోడ్ చేయవచ్చు. ఆ వీడియో లక్షలాది మందికి చేరుతుంది. అందువల్ల చాలా మంది మనస్సులో ఎప్పుడూ ఒక ప్రశ్న ఉంటుంది: "లో 1000 వ్యూస్‌కు ఎంత ఆదాయం వస్తుంది? ఈ ప్రశ్నకు సమాధానం గురించి అనేక పుకార్లు, ఊహాగానాలు ఉన్నాయి. కానీ మీరు నిజమైన సమాచారం ఏంటో తెలుసుకుందాం.

**అంటే ఏమిటి?**

అంటే "కాస్ట్ పర్ మిల్లె", అంటే 1000 వ్యూస్‌లకు మీరు సంపాదించే డబ్బు. వీక్షకులు వీక్షించే ప్రకటనల ఆధారంగా ఆదాయాన్ని కొలవడానికి ఇది ఉపయోగపడుతుంది. అంటే "క్లిక్‌కి అయ్యే ఖర్చు", ఇది వీక్షకులు ఒక వీడియోపై క్లిక్ చేసినప్పుడు మీకు లభించే మొత్తం డబ్బు. వీక్షకుడు వీడియో మాత్రమే చూస్తే, వర్తిస్తుంది. కానీ వారు దానిపై క్లిక్ చేస్తే, వర్తిస్తుంది. ఈ రెండు మోడల్స్ సృష్టికర్తలకు ప్రాథమిక ఆదాయ వనరులు.

**1000 వ్యూస్‌ల నుండి ఎంత ఆదాయం వస్తుంది?**

1000 వ్యూస్‌లు వస్తే వెంటనే చాలా డబ్బు సంపాదిస్తామనే అపోహ చాలా మందికి ఉంది. కానీ వాస్తవం భిన్నంగా ఉంది. భారతదేశంలో సగటు రూ.20, రూ.150 మధ్య ఉంటుంది. కానీ ఇది కేవలం దాని వ్యూస్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రతి వెయ్యి వీక్షణలకు సగటున 200 నుండి 300 వస్తున్నాయి. కాబట్టి వాస్తవ ఆదాయాలు రూ.5 నుండి రూ.40 మధ్య ఉంటాయి. ఈ రేట్లు ప్రతి ఛానెల్ అంశం, ప్రేక్షకులు, ప్రకటనల ఆకృతిని బట్టి మారుతూ ఉంటాయి.

**ఆదాయాలను ఏది ప్రభావితం చేస్తుంది?**

ఆదాయాలను చాలా విషయాలు ప్రభావితం చేస్తాయి. అతి పెద్ద తేడా ఏమిటంటే ప్రేక్షకుల దేశం. అమెరికన్, యూరోపియన్ ప్రేక్షకులకు చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, భారతదేశంలో ఇది చాలా తక్కువగా ఉంది. అదే సమయంలో వీడియో అంశం కూడా ముఖ్యమైనది. ఆర్థికం, సాంకేతికత, విద్య వంటి అంశాలపై ఎక్కువ ప్రకటనలు ఉన్నాయి. ఇది ఆదాయాన్ని పెంచుతుంది. ఇంకా, వీడియో నిడివి, ఎంగేజ్‌మెంట్ రేటు, థంబ్‌లైన్, టైటిల్ కూడా జనాలను ఆకర్షించడంలో పాత్ర పోషిస్తాయి.

**జబతీతీవఅ 500 రూపాయల నోట్లు కూడా రద్దు అవుతాయా..? ఇవే 3 పెద్ద కారణాలు**

**శీబుబఎవలో డబ్బు సంపాదించడానికి ఇతర మార్గాలు:**

ఒక్కటే సరిపోదు. %శీబుబఎవ% ఆదాయాలకు ఇంకా చాలా ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. స్పాన్సర్ చేయబడిన వీడియోలు బ్రాండ్‌లతో నేరుగా పని చేయడం ద్వారా పొందవచ్చు. అనుబంధ మార్కెటింగ్ ద్వారా సృష్టికర్త మరొక కంపెనీ ఉత్పత్తులకు లింక్‌ను అందిస్తారు. అలాగే కొనుగోళ్లపై కమీషన్ సంపాదిస్తారు. ఛానల్ సభ్యత్వాలు, సూపర్‌చాట్, వస్తువుల అమ్మకం కూడా ముఖ్యమైన వనరులు. అందువల్ల, క్రమం తప్పకుండా, తీవ్రంగా పనిచేసే యూట్యూబర్‌లకు వివిధ ఆదాయ ద్వారాలు తెరిచి ఉంటాయి.

# 2వేల రూపాయల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన




జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ.2,000 నోట్లను రద్దు చేసిన రెండు సంవత్సరాల తరువాత కూడా రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. ఆర్బీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక డేటాలో ఇందుకు సంబంధించి సమాచారం అందించింది. ఈ రూ. 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని, వంద శాతం ఇంకా తమ వద్దకు చేరలేదని తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మే 19, 2023న రూ.2000 నోట్లను చలామణి నుండి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉండగా, మే 31, 2025న వ్యాపారం ముగిసే సమయానికి ఇది రూ.6,181 కోట్లకు తగ్గిందని %=దీ×% ప్రకటనలో తెలిపింది. ఈ విధంగా మే 19, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ఈ నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్పిడి చేసుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంకు శాఖలలో అందుబాటులో ఉంది. ఇప్పుడు ఈ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 19 ఇష్యూ కార్యాలయాలలో మాత్రమే అందుబాటులో ఉంది. జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను ఇండియన్ పోస్ట్ ద్వారా ఏ ఆర్బీఐ కార్యాలయానికైనా పంపి తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవచ్చు.

**మార్కెట్లో ఇంకా చాలా నోట్లు ఉన్నాయి:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, 2000 రూపాయల నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చినప్పటికీ, రూ. 6,181 కోట్ల విలువైన 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని ఆర్బీఐ పేర్కొంది. 6,181 కోట్ల విలువైన ఈ 2000 రూపాయల నోట్ల సంఖ్య దాదాపు 3 కోట్లు. మీ దగ్గర కూడా రూ.2000 నోటు ఉంటే, మీరు దానిని పోస్ట్ ఆఫీస్ ద్వారా రీఫండ్ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తిరిగి పంపవచ్చు.

# ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేయండి


ఋణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు, ఎనర్జీ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసుకున్న దరఖాస్తులలో 458 దరఖాస్తులు కన్వర్ట్ అయి సంబంధిత వెండర్ నుండి కమీషనింగ్ కు వెళ్లాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 97 వేల మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్యఘర్ సోలార్ ప్యానల్స్ కనెక్షన్ కోసం పేర్ల నమోదు చేసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలు మినహా పిఎం సూర్య ఘర్ పథకం క్రింద దాదాపు 20 వేల మంది రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ అయి కన్వర్ట్ కింద ఉన్న 1513 దరఖాస్తులను కమీషనింగ్ ఈనెలాఖరిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో మరో 1513 దరఖాస్తులు కమీషనింగ్ కోసం వెండర్ కు రావాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను కమీషనింగ్ చేసేందుకు వెండర్లు చర్యలు తీసుకునేలా ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మిగిలిన దరఖాస్తులను త్వరితగతిన వెండర్ వద్దకు కమీషనింగ్ కు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు బ్యాంకుకు అనుసంధానం చేసి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 27 బ్యాంకులకు 27 గ్రామాలు కేటాయించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకొని రావాలని ఎనర్జీ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల ద్వారా అందజేసే రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా పాండురంగాపురం గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద తీసుకొని రావాలన్నదే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీరు సుధాకర్ పాల్గొన్నారు.

# అనుమతి లేని అక్రమ లే అవుట్ల పై "కుడా" అధికారులు చర్యలు తీసుకోవాలి







**వెల్దుర్తి / కర్నూలు జూన్ 03 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రహదారి కి ఇరువైపుల రియల్ ఎస్టేట్ దందా.. సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ... సూదేపల్లె గ్రామం నుండి నుండి అల్లు గుండు గ్రామం వరకు జాతీయ రహదారి ఏర్పడటం తో భూ కబ్జా దారులు రోడ్డు కి ఇరువైపులా అనుమతులు లేకుండా అక్రమ లేఔట్లు వేసి ప్లాట్లు తో క్రయ విక్రయాలు చేస్తున్నారని పట్టించుకోవాల్సిన రెవెన్యూ, పంచాయతీ, కుడా అధికారులు నిమ్మకు నిరీతినట్లు వ్యవహరిస్తున్నారని తక్షణమే రోడ్డు ఇరువైపులా వేసిన అక్రమ వెంచర్లను తొలగించాలని వారిపై క్రిమినల్ కేసు లు నమోదు చేయాలని, ముఖ్యంగా పంచాయితి తీర్మానం లేకుండా సూదేపల్లి. మంగంపల్లి. మదర్ పురం రామాలకోట రోడ్డు. వైపున చెరుకులపాటు రోడ్డు వైపున కోడుమూరు రోడ్డు వైపున వెంచర్లను పరిశీలించిన సిపిఐ బృందం వెలిసిన అక్రమ వెంచర్ల్ తొలగించాలని సీపీఐ మండల నాయకులు టి కృష్ణ. చిన్నమాదులు. ఎస్ హెచ్ ఎర్రగుడి నాయకులు గిడ్డయ్య వి.శివ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559